కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శనివారం 16, నవంబర్ 2024
16 పేజీలు



శివ నామస్మరణతో మార్మోగిన ఆలయం

ఆలయానికి పోటెత్తిన భక్తులు

365 వత్తులతో దీపాలు వెలిగించిన మహిళలు

# భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర క్షేత్రంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందడి నెలకొంది. శివనామస్మరణతో ఆలయం మార్మోగింది. 365 వత్తులతో మహిళలు నేతి దీపాలు వెలిగించారు. పౌర్ణమి సందర్భంగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. కార్తీక మాసంలో చేసే స్నానం, జపం, తపస్సు, దాన ధర్మాలు, ఉప వాసాలు, అనంత పుణ్యఫలాలను ఇస్తాయని కార్తీక పురాణం చెబుతోంది. అందుకే ఈ ఏడాదంతా ఎలా ఉన్నా.. ఆ స్వామిని ప్రసన్నం చేసుకునేందుకు ఈ మాసమంతా ఆధ్యాత్మిక ఆనందమయ వాతావరణం, పూజలు, అన్నదానం, జపం, ఈ మాసంలో ఉపవాసాలు చేసిన వారికి పుణ్యఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం.



2 లో..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పదవులు

# కైవసం చేసుకోవాలి



2 లో..

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 15, ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికలు అయిపోయాయి.. పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి ప్రకటన కొంచెం ఆలస్యం అయిన కార్యకర్తలు బాగా కష్టపడ్డారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పదవులను కైవసం చేసుకునే దిశగా కృషి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నాగుల సత్యనారాయణ గౌడ్ స్థానిక లహరి ఫంక్షన్ హాల్‌లో ప్రమాణ స్వీకారం చేశారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటాం

నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరం

20న జిల్లాలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన

బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ఘనంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారం



2 లో..

## రాజీవ్ రహదారిపై

# ఘోర రోడ్డు ప్రమాదం

### ఇద్దరి దుర్మరణం, ఒకరి పరిస్థితి విషమం

తిమ్మాపూర్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులోని రాజీవ్ రహదారి పై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం లో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి కరీంనగర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు.

# బెల్ట్ దందా

2 లో..





బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు

పరిమితికి మించి లిక్కర్ సప్లయి

నిర్లక్ష్యపు నీడలో ఎక్సైజ్ శాఖ

కరీంనగర్ బ్యూరో, ప్రభాత వార్త: మద్యం మత్తు పేద, మధ్యతరగతి కుటుంబాలను చిదిమేస్తుంది. ప్రధానంగా మద్యం అత్యధికంగా సేవిస్తుంది పెద, మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారే.. మద్యం అమ్మించడమే, ప్రజలను తాగించడమే ముఖ్యం అన్నట్లు కరీంనగర్ జిల్లాలో మద్యం అమ్మకాలుకొనసాగుతున్నాయి.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పదవులు కైవసం చేసుకోవాలి





**మొదటి పేజీ తరువాయి...**

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాతబస్టాండ్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుంచి లహరి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీగా వచ్చారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన సీనియర్ నాయకుడు నాగుల సత్యనారాయణ గౌడ్ చేత జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో యువరాజులా పరిపాలించిన సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బతికి ఉండడానికి కష్టపడ్డ కార్యకర్తలందరికి అభినందనలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గా నాగుల సత్యనారాయణ ఎంతో కష్టపడ్డారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన లైబ్రరీ చైర్మన్‌తో పాటు భవిష్యత్ లో రాష్ట్ర స్థాయి బాధ్యతలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎన్ని కష్టాలు వచ్చిన బాధలు వచ్చిన పారీనీ వీడకుండ శ్రమపడ్డారని, కరీంనగర్ లోక్ సభ పరిధిలో నలుగురం శాసన సభ్యులం ఉన్నామని, ఇక్కడ ఉన్న కార్యకర్తలకు ఎక్కడ లోటు రాకుండా అభివృద్ధికి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని భరోసా ఇచ్చారు. దక్షిణ కాశిగా పిలువబడే వేములవాడ క్షేత్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నె 20న వస్తున్నారని ఈ సందర్భంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుంటున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 48 గంటల్లో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,10 లక్షల ఆరోగ్య శ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , 500 గ్యాస్ సిలిండర్‌లను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. 5 లక్షల రూపాయల తో ఇందిరమ్మ ఇల్లు ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, లక్ష రూపాయల రుణమాఫీకి బిఆర్ఎస్ హయంలో ఐదు సంవత్సరాలు చేశారని, ఒకేసారి రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ చేశామని తెలిపారు. రెండు లక్షల పైన ఉన్నవారికి, 2 లక్షల వరకు రుణమాఫీ త్వరలో చేయడం జరుగుతుందని పెర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజాస్వామ్యంగా ప్రభుత్వాన్ని నడుపుతుందని గతంలో నిరసనలు తెలియజేయడానికి వీలు లేదని సెక్షన్ 30 అమలు చేశారని తాము నిరసనలు ఎక్కడైనా చేసుకునేలా వదిలిపెట్టామని తెలిపారు. నిరసనలు పరిధి దాటితే మాత్రం చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని కలెక్టర్, అధికారులపై దాడి జరిగితే అరెస్టు కాకుండా ఏం చేయాలో కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో మల్లన్న సాగర్ బాధితులను ఎన్ని ఇబ్బందులు పెట్టరో మర్చిపోయారా అంటూ ఆయన ప్రశ్నించారు. పార్లమెంటు పరిధిలో మీ సమస్యలు తెలుసుకోవడానికి మీకు అందుబాటులో ఉంటామని ఇక్కడి శాసన సభ్యుడు , పార్లమెంటు సభ్యుడు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పాలని మంత్రి పొన్నం ప్రబాకర్ డిమాండ్ చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పదవులు వస్తాయని కొంచెం ముందు, వెనుక తప్పితే ఎవరు కూడ అధైర్య పడొద్దని కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ కేలండర్ లో సిరిసిల్ల జిల్లా ఉద్యోగాల్లో ప్రథమ స్థానంలో ఉండేలా నాగుల సత్యనారాయణ చర్యలు తీసుకోవాలన్నారు. పుస్తకాలు చదివే అలవాటు విద్యార్థి దశ నుండే అలవాటు చేసుకోవాలని లైబ్రరీ చైర్మన్ అంటే నిరుద్యోగులకు అవసరమయ్యే పుస్తకాలు పోటీ పరీక్షలకు అందించి వారికి ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేయలన్నారు. కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు సిరిసిల్ల చేనేత కార్మికుల కోసం మనోధైర్య యాత్ర చేశామని ఇప్పుడు చేనేత కార్మికుల ఆత్మహత్యలు వినాల్సిన దుస్థితి వచ్చిందని ఇది బాదాకరమన్నారు. త్వరలోనే నేతన్నలకు అండగా ఆత్మస్థైర్య ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. నేత కార్మికులకు సిఎం రేవంత్ డ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని గతంలో ఎక్కువగా ఆర్డర్లు ఇచ్చి ఆదుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావడానికి కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. నామినేటెడ్ పదవులు కష్టపడ్డ వారికి లభిస్తుయని అయితే నలుగురు అర్హులుగా ఉంటే ఒక్కరికే పదవి వస్తుందని మిగతా వారికి కూడా న్యాయం జరుగుతుందని తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ల రిజర్వేషన్లు 2016 లో ఐదు టర్మ్ ల కోసం గత ప్రభుత్వం చట్టం తెచ్చిందని అదే కొనసాగిస్తున్నమని చెప్పారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బతుకమ్మ చీరల అప్పును 203 కోట్ల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు, మిగతా 40 కోట్లు కూడా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని గత 30 ఏళ్ల నేతన్న కల నూలు డిపోను ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. తాము వేములవాడ క్లస్టర్ గా నూలు డిపో మంజూరు చేయడం జరిగిందని కార్మిక, ధార్మిక క్షేత్రాల అభివృద్దికి అధిక ప్రాదాన్యతనిస్తున్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కటుకం మృత్యుంజయం. పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మార్కెట్ కమిటి చైర్మన్ వెలుముల స్వరూప తిరపతి రెడ్డి, నాయకులు గడ్డం నర్సయ్య, సంగీతం శ్రీనివాస్, ఎల్లె లక్ష్మీనారాయణ, సూర దేవరాజ్, ఆడెపు చంద్రకళ, కల్లూరి చందన, గొట్టె రుక్మిణి, గోనె ఎల్లప్ప, మ్యాన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు



**మొదటి పేజీ తరువాయి...**

ముఖ్యంగా దీపారాధన శ్రేష్ఠమని, దీన్ని నైవేద్యంగా పెట్టడం వల్ల సర్వపాపాలు తొలగి పోయి మోక్షప్రాప్తి కలుగుతుందని విశ్వాసం. కార్తీక పౌర్ణమి రోజున హరుడు త్రిపురాసురుడిని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. దీనికి గుర్తుగా శుక్రవారం తులసి చెట్టు వద్ద మహిళలు 365 వత్తులను నేతితో వెలిగిస్తారు. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఇంట్లో తలంటు స్నానం చేసి పూజలు చేసి ఆలయాలను సందర్శిస్తారు. శివుని ఆరాధించే భక్తులు ఉపవాస దీక్షలు చేసి ప్రదోష కాలంలో స్వామికి అభిషేకం చేసి, మారేడు దళాలతో పూజలు చేస్తారు.

**రాజన్న క్షేత్రంకు పోటెత్తిన భక్తజన సంద్రం...** దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి శుక్రవారం భక్తజనం పోటెత్తారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలించ్చారు. భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిటకిటలాడాయి. అశేష సంఖ్యలో హాజరైన భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో భక్తులు వేచి ఉన్నారు. దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలయం ముందు రావి చెట్టు వద్ద కార్తీక దీపాలు వెలిగించారు. తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. కల్యాణాలు, సత్యనారాయణ వత్రాలు జరుపుకున్నారు. శుక్రవారం ఒక్కరోజే 50వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

**కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు...** కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో శుక్రవారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 6గంటలకు స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. షిఫ్ట్ పద్ధతిన భక్తులకు సత్యనారాయణ వ్రతాలు చేసుకునే విధంగా వీలు కల్పించారు. రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో మహాలింగార్చన గావించారు. రాత్రి ఏడుగంటలకు ఆలయం ముందు జ్వాలాతోరణం నిర్వహించారు. జ్వాలాతోరణం చూసేందుకు భక్తులు బారులు తీరారు. రాత్రి 9గంటలకు నిషి పూజ చేశారు. అనంతరం స్వామివారికి మహాపూజ జరిపించారు.

**కార్తీక పౌర్ణమి సందర్భంగా రాజన్న ఆలయంలో బస చేసిన మంత్రి పొన్నం...** కార్తీక మాసంలో వచ్చే కార్తీక పౌర్ణమికి ఎంతో విశిష్టత ఉంది. పౌర్ణమిని పురస్కరించుకొని వేములవాడ రాజన్న క్షేత్రంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బస చేయనున్నారు. రాత్రి స్వామివారి నిషి పూజలో పాల్గొన్నారు. ఉదయం వేకువజామునే గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఈ నెల 20వ తేదీన ముఖ్యమంత్రి వేములవాడకు రానున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులకు దిశా నిర్దేశం చేయనున్నారు.

# బెల్ట్ దందా

**మొదటి పేజీ తరువాయి...**

## నిషేధం, నియంత్రణ కూడా ఆ శాఖ బాధ్యతే....

బెల్ట్ షాపులకు మద్యం ఎక్కడిది: కరీంనగర్ జిల్లాలో వందల సంఖ్యలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. అసలు వీటికి పర్మిషన్ ఇచ్చింది ఎవరు...అనధికారికంగా బెల్ట్ షాపులు నిర్వహించడానికి ఎవరు సహకరిస్తున్నారు. కరీంనగర్ జిల్లా మద్యనిషేధ,అబ్కారీ శాఖ (ఎక్సైజ్) అధికారులు ఎందుకు అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవడం లేదు అనే విమర్శలు లేకపోలేదు. జిల్లాలోని రూరల్ ప్రాంతాల్లో కొన్ని వైన్స్ షాపులు కేవలం బెల్ట్ షాపుల వారికే మద్యం అమ్మకాలు చేస్తున్నారు. వారు అక్కడి మద్యం కోసం వచ్చే వ్యక్తులకు మద్యం లేదని చెబుతుండటం గమనార్హం. ఇంతా యదేచ్ఛగా జిల్లాలో బెల్ట్ షాపులు జోరు కొనసాగుతోంది. లిక్కర్ సప్లయి నియంత్రణ కూడా అబ్కారీ శాఖ విధి కానీ ఆ బాధ్యత మరిచిపోయి కేవలం మద్యం అమ్మకాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకే అధికారులు కృషి చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది.

## నిబంధనలు ఏం చెబుతున్నాయి:

వైన్స్ షాపులు, బార్లలో 18 ఏండ్ల వయస్సు పైబడనీ వారికి కూడా మద్యం అమ్ముతున్నారు. వాటిని గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం పలు విమర్శలకు తావిస్తుంది...



బార్లు,పర్మిట్ రూమ్ లలో మద్యం సేవించే వారికి అత్యధిక మద్యం అమ్మకూడదు అని నిబంధనలు చెబుతున్నాయి..కానీ అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయంటే మద్యం తాగి అక్కడే పడిపోయేంతగా మద్యం సేవించేలా అమ్మకాలు జరుపుతున్నారు.... ఈ విషయంపై అబ్కారీ శాఖ అధికారులు మాత్రం దృష్టి సారించడం లేదు. ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది, అధికారులకు ముడుపులు వస్తున్నాయి..ఇక మిగితా వ్యవహారమంతా మాకెందుకులే అని అబ్కారీ శాఖ అధికారులు అనుకుంటున్నట్లు స్పష్టం అవుతోంది. బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాల విషయంపై జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులను అడిగితే, అసలు బెల్ట్ షాపులు లేనే లేవనీ చెప్పడం కొసమెరుపు.

# రాజన్న క్షేత్రంకు పోటెత్తిన భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త: దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి శుక్రవారం భక్తజనం పోటెత్తారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలించ్చారు. భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిటకిటలాడాయి. అశేష సంఖ్యలో హాజరైన భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో భక్తులు వేచి ఉన్నారు. దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలయం ముందు రావి చెట్టు వద్ద కార్తీక దీపాలు వెలిగించారు. తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. కల్యాణాలు, సత్యనారాయణ వత్రాలు జరుపుకున్నారు. శుక్రవారం ఒక్కరోజే 50వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

**కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు...** కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో శుక్రవారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 6గంటలకు స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. షిఫ్ట్ పద్ధతిన భక్తులకు సత్యనారాయణ వ్రతాలు చేసుకునే విధంగా వీలు కల్పించారు. రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో మహాలింగార్చన గావించారు. రాత్రి ఏడుగంటలకు ఆలయం ముందు జ్వాలాతోరణం నిర్వహించారు. జ్వాలా తోరణం చూసేందుకు భక్తులు బారులు తీరారు. రాత్రి 9గంటలకు నిషి పూజ చేశారు. అనంతరం స్వామివారికి మహాపూజ జరిపించారు.



# రాజీవ్ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**మొదటి పేజీ తరువాయి...**

కాగా ఈ ప్రమాదం లో మరో కూలికి కూడా తీవ్ర గాయాలైనట్లు సమాచారం...స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు శుక్రవారం రాత్రి కొత్తపల్లి శివారులోకి రాగానే రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్న బీహార్ కు చెందిన ముగ్గురు వ్యక్తులను ఢీ కొని పక్కనే ఉన్న కల్వర్ట్ ను ఢీ కొట్టింది.. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు సికిందర్ ముండల్, ధీరజ్ లు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరి తలకు తీవ్ర గాయ్యాలయ్యాయి. ఆ వ్యక్తిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు...అతని పరిస్థితి విషమంగానే ఉన్నట్లు సమాచారం.. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న బెజ్జంకి మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి తలకు తీవ్ర గాయాలు కాగా ఆయన కరీంనగర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.గాయ పడ్డ మరో కూలీని చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించిన పోలీసులు సంఘటనా స్థలం లో కారును రోడ్డు పై నుంచి తొలగించి ట్రాఫిక్ ను క్రమబద్దీకరించారు.తిమ్మాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వైభవంగా పంచ సహస్ర దీపాలంకరణ

### -దీపాలతో నిండిన బ్రహ్మ పుష్కరిని

ధర్మపురి, ప్రభాతవార్త :
కార్తీక పౌర్ణమి సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని బ్రహ్మ పుష్కరిలో శుక్రవారం పంచ సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో కోనేరులో మండపం పైన స్వామివారి ఉత్సవ మూర్తులను వేదికపై ఆసీనులను చేశారు. మీద పండితులు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా అంతకుముందు కోనేరు మెట్లపై దీపాలను ఏర్పాటు చేశారు. స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు విద్యార్థులు దీపాలను వెలిగించగా కోనేరు అంతా దీపాలతో నిండిపోయింది. దీపాల వెలుగులో ఉన్న కోనేరును తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం భక్తులు మండపంపైన ఉన్న స్వామివారిని దర్శించుకొని వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సంగి సత్తమ్మ, దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఈయన పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### కిరాణా షాపుల్లో పోలీసుల తనిఖీలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త :



జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని అనుమానాస్పద కిరాణా షాపులు, పాన్ షాప్ లలో ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పలు అనుమానాస్పద కిరాణా షాపుల్లో గంజాయి విక్రయిస్తున్నారని సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించామని గంజాయి విక్రయిస్తే చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై వేణుగోపాల్ పోలీసులు ఉన్నారు.

### మ్యాడారం తుండా వాసికి గ్రూప్-4 ఉద్యోగం

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలం మ్యాడారం తండా గ్రామానికి చెందిన భూక్యా విక్రాంత్‌కు తాజాగా విడుదలైన గ్రూప్-4 ఫలితాల్లో వార్డు ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యాడు. మ్యాడారం గ్రామానికి చెందిన గిరిజన కుటుంబానికి చెందిన భూక్య రమేష్, విజయలు వ్యవసాయ చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వారి కుమారుడు గ్రూప్ -4 సెలెక్ట్ అయ్యాడు. రేచపల్లి గ్రామస్తులు తుండా వాసులు వార్డు ఆఫీసర్ ఉద్యోగం సాధించినందుకు అతన్ని అభినందించారు. విక్రాంత్ మాట్లాడుతూ తల్లిదండ్రులు కష్టపడి నన్ను చదివించారని అన్నారు.

### పురుగుల మందు తాగి యువకుని ఆత్మహత్య యత్నం

చందుర్తి, ప్రభాతవార్త.
చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన పడిగెల ప్రసాద్ (44) అనే యువకుడు మూడు రోజుల క్రితం క్రిమి సంహారక పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రసాద్ ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియా దేశానికి వెళ్లి నెల రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చాడు. సౌదీలో పని దొరకకపోవడంతో బయట పనులు చేస్తుండగా, అక్కడ జైల్లో పడ్డాడు. ఆరు నెలలు జైల్లో ఉండి, ఇంటికి వచ్చాడు. చేసిన అప్పులు తీర్చ లేక మనస్థాపంతో ఈ అఘాయిత్యానికి ఒడిగట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రసాద్‌కు భార్య రజనీ, ఇద్దరు కూతుళ్ల ఉన్నారు. పురుగుల మందు తాగిన ప్రసాద్ ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

### రేషన్ బియ్యం పట్టివేత


మంథనిరూరల్, ప్రభాతవార్త :



మంథని పట్టణంలోని శ్రీ పద కాలనీకి చెందిన భోగే సర్వేష్ ఇంట్లో తనిఖీ చేయగా నమ్మదగిన సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారులతో సంయుక్తంగా 12:15 నిమిషాలకు ఇంట్లో తనిఖీ చేయగా 40 ప్లాస్టిక్ బ్యాగు లలో ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన పిడిఎస్ బియ్యం 16 క్వింటాళ్లు అక్రమంగా నిల్వ చేసినాడు ఇట్టి బియ్యాన్ని పిడిఎఫ్ బియ్యంగా గుర్తించి ఇట్టి బియ్యం గురించి బోగే సర్వేశ్ s/o బాపు ను ప్రశ్నించగా మంథని మండలంలోని చుట్టుపక్క గ్రామాల రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి రేషన్ డీలర్ అయినగుండా ధనలక్ష్మి నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఈ విధంగా సేకరించిన బియ్యాన్ని మహారాష్ట్ర లో ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు మంథని చెందిన గుండా ధనలక్ష్మి తన డీలర్ షాప్ నుండి 7 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని లబ్ధిదారులకు ఇవ్వ కుండా నాకు అమ్మినదని తెలియజేశారు .ఇట్టి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడమైనది. మంథని మండలంలో ఎవరైనా పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వచేసిన మరియు అమ్మిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడును మంథని ఎస్సై డి రమేష్ తెలిపారు.

### గోదావరిఖని వన్‌టౌన్ పోలీసుల విస్తృత తనిఖీలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.



గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు శ్రీనివాస్, రమేష్‌లు శుక్రవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసోలేటెడ్ స్పాట్స్‌ను సందర్శించారు. కిరాణ షాపులు, పాన్ షాపులు తనిఖీ చేశారు. గంజాయి అమ్మకాలు, నిల్వలు, సేవించే వారిని గుర్తించేందుకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు.

### అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం పట్టివేత

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :




జగిత్యాల మండలం రూరల్ గ్రామం కల్లెడలోని శ్రీఆంజనేయ రైస్ మిల్లులో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు శుక్రవారం సివిల్ సప్లై అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 10 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని 160 క్వింటాళ్ల నూకలను అక్రమ నిల్వ చేసిన బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రైస్‌మిల్‌పై పంచనామా నిర్వహించి 6ఎ కేసును నమోదు చేసి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు అధికారులు తెలిపారు.

### సీనియర్ జర్నలిస్టు చిల్ల మల్లేశం తండ్రి లక్ష్మయ్య కన్నుమూత

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



సీనియర్ జర్నలిస్టు చిల్ల మల్లేశం తండ్రి లక్ష్మయ్య(63) శుక్రవారం కన్నుమూశారు. లక్ష్మయ్య14న తన భార్య నర్సమ్మతో కలిసి టీవీఎస్ ఎక్సెల్ పై పొలానికి వెళ్లారు. తిరిగి ఇంటికి వస్తుండగా అలుగునూరు వద్ద హైదరాబాద్ వైపు నుంచి కరీంనగర్ కు వేగంగా, నిర్లక్ష్యంగా కారు నడుపుతూ వస్తున్న బైరెనేని అజయ్ రావు వారి మోపెడ్ ను బలంగా ఢీకొనడంతో దంపతులిద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే కరీంనగర్ లోని రెనే హాస్పిటల్ కు తరలించారు. నర్సమ్మ రెనే హాస్పిటల్ లోనే కోలుకున్నప్పటికీ లక్ష్మయ్య తలకు తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. తలకు మేజర్ సర్జరీలు జరిగాయి. లక్ష్మయ్య ఆర్నెల్లుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూనే శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. లక్ష్మయ్యకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన పెద్ద కుమారుడు, సీనియర్ జర్నలిస్టు మల్లేశంను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, అంకం రవి పరామర్శించారు. శనివారం ఉదయం కరీంనగర్ లోని అలుగనూరు లో లక్ష్మయ్య అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

### జీఎంను సన్మానించిన టిబిజికెఎస్ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బండి వెంకటయ్యను, ఎస్ఓటూజిఎంగా బాధ్యతలు స్వీకరించిన రాముడును టిబిజికెఎస్ ఆర్జీ 2 ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, ఐ.సత్యం, హమీద్, దాసం సురేందర్ తదితరులున్నారు.

### ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :




జిల్లా గ్రంథాలయ సంస్థ వారోత్సవాలు భాగంలో శుక్రవారం పుస్తక ప్రదర్శన ఎం.శ్రీనివాస్ అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ జిల్లా ప్రయోజన విద్య జగిత్యాల ప్రారంభించారు. ఈ సందర్భంలో వారు వివిధ పోటీలకు ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు వారి యొక్క అనుభవాలను ఈ సందర్భంఆ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు బి.శకుంతల కార్యాలయ ఇంచార్జీ ఈ కవిత, వి.జమునారాణి, ఏం.సరోజన, ఎ.అనిత, సిహెచ్ చందన, శ్రీతరంగిణి గ్రంథాలయ సిబ్బంది ఎల్.అనిల్, డి.రాజు, విజయ ఎస్.కృష్ణ స్వామి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాత్రికేయులకు సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు.

### ఈతచెట్టు పై నుండి జారిపడ్డ గీత కార్మికుని ఆదుకోవాలి

ఓదెల ప్రభాత వార్త. .
ఓదెల మండలం లోని జీలకుంట గ్రామానికి చెందిన చెర్లపల్లి మల్లన్న గౌడ్ గీతా కార్మికుడు వృత్తిలో భాగంగా నవంబరు 9 శనివారం సాయంత్రం ఈత చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి జారీ పడడంతో గాయాల పాలైన గీత కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు వ్యక్తులు కోరారు

### ఘనంగా శ్రీలొంక లక్ష్మి వెంకట నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం

భీమారం, ప్రభాతవార్త :
భీమారం మండల కేంద్రంలోని గుట్టపైన శ్రీలొంక లక్ష్మి వెంకట నర్సింహస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భీమారం, మేడిపల్లి కాంగ్రెస్ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న శ్రీవేంకటేశ్వరాలయ బ్రహ్మోత్సవాలు

కోరుట్ల, ప్రభాతవార్త




మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఆలయ మండప ఆవరణలో సత్యనారాయణ స్వామి వ్రతాలు, డోలోత్సవం నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మెన్ కటుకం రాజేష్ జువ్వాడికి ఘన స్వాగతం పలికి ఆలయ పక్షాన సన్మానించి, ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బ్రహ్మోత్సవాల్లో కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సదుపాయాల పట్ల ఆలయ చైర్మెన్, కమిటీ డైరెక్టర్లను జువ్వాడి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, ఆలయ ఈఓ విక్రమ్, నాయకులు బర్కం నర్సయ్య, పెరుమాండ్ల సత్యనారాయణ, రమేష్, రవీందర్‌రెడ్డి, వెంకటేష్, సుధాకర్, శ్రీను, మహిపాల్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, నర్సయ్య, రమేష్, రాజరెడ్డి, రాజేష్‌గౌడ్, నసీర్, నరేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## తూకంలో రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

కోరుట టౌన్, ప్రభాతవార్త



ధాన్యం తూకం వేసే విషయంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వంద గ్రాములు ఎక్కువ తూచిన సహించేది లేదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మండలంలోని వెంకటాపూర్‌లోని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, నాయకులు మహిపాల్‌రెడ్డి, సత్యనారాయణ, అంతడుపుల నర్సయ్య, రవీందర్‌రెడ్డి, నసీర్, నర్సయ్య, వెంకటేష్, సుధాకర్, శ్రీనివాస్, నరేష్, లక్ష్మణ్, అజయ్, రంజిత్‌రెడ్డి, నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఏడిఏ.శ్రీనాథ్

ఓదెల ప్రభాతవార్త.



ఓదెల మండల కేంద్రంతోపాటు లంబాడి తండా, కొలనూరు, హరిపురం గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి వ్యవసాయ శాఖ డివిజన్ అధికారి శ్రీనాథ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ఇన్చార్జి లు ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు చేయాలన్నారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు కొనుగోళ్లు కేంద్రాల్లో అందుబాటు లో ఉంటూ రైతులకు రశీదులు ఇవ్వాలన్నారు. రైతు సోదరులు ప్రైవేటు దళారులకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోళ్ల కేంద్రాల్లో ధాన్యం తీసుకురావాలని కోరారు. తూకం వేసిన 48 గం. లో రైతుల ఖాతాల్లో ప్రభుత్వ మద్దతు ధర రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ,ఏ ఈ ఓ లు సెంటర్ ఇన్చార్జి లు రైతులు పాల్గొన్నారు

## టీజీపీఎస్సీలో మెరిసిన పల్లె కుసుమాలు

మేడిపల్లి, ప్రభాతవార్త





మండలంలోని కట్లకుంట, కొండాపూర్ గ్రామాలకు చెందిన యువకులు ఇటీవల వెలవరించిన టీజీ పీఎస్సీ గ్రూప్ -4ఫలితాల్లో ఉద్యోగాలు సాధించారు. కట్లకుంట గ్రామానికి చెందిన నికిల్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో 107వ ర్యాంక్, జిల్లా స్థాయిలో 5వ ర్యాంక్‌తో ప్రతిభ కనబరిచిన రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు. అటవీ శాఖలో ఎఫ్‌బీఓగా విధులు నిర్వహిస్తూనే 2019లో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపిక య్యారు. ఇప్పుడు రెవెన్యూ శాఖలో ఉద్యోగం సాధించాడు. మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన క్రాంతి కుమార్‌గౌడ్ పోలీస్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం చేస్తున్న ప్రస్తుత ఫలితాల్లో తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించాడు. గ్రామీణ నేపథ్యంలో సాగిన చదువులు చదువుకొని ఉద్యోగాల్లో ఉన్న ఈ యువకులు ఈ ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగాలు సాధించడంతో వారి తల్లిదండ్రులతో పాటూ గ్రామస్థులు, స్నేహితులు అభినందించారు.

## జిల్లాలో గ్రూప్-3 పరీక్షల సందర్బంగా పటిష్టమైన బందోబస్తు

జిల్లా ఇంచార్జీ ఎస్పీ అఖిల్ మహజన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలో ఈనెల 17,18వ తేదిలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఇంచార్జీ ఎస్పీ అఖిల్ మహజన్,తెలిపారు.అందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ,జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.గ్రూప్ 3 పరీక్షల కోసం జిల్లాలో 34 పరీక్ష కేంద్రాలు నామినేట్ చేయబడ్డాయి.జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో 20,జగిత్యాల రూరల్ పరిదిలో 03,మల్యాల పిఎస్ పరిధిలో 01,కొడిమ్యాల పిఎస్ పరిధిలో 02,కోరుట్ల పోలీస్ స్టేషన్‌పరిధిలో 08 ఉన్నాయి.సంబంధిత పోలీస్‌స్టేషన్ పరిధిలో పటిష్టమైన బందోబస్తు భద్రతా ఏర్పాట్లు చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163,144 అమలు చేయాలని అన్నారు.గ్రూప్ 3 సర్వీసెస్ పరీక్షలు రాసే అభ్యర్థులు పరీక్షలకు సంబంధించిన నియమ,నిబందనలు పాటించి అధికారులకు సహకరించాలని పరీక్ష కేంద్రాలకు చేరుకునే సమయంలో అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ఆయా పరిధిలోని పోలీస్ అధికారులకు గాని,డయల్ 100కు సంప్రదించాలని ఎస్పీ పేర్కొన్నారు.

## ఆర్.జి3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో ఇంటర్నల్ ఆడిట్ కమిటీ సమీక్షా సమావేశం

రామగిరి ప్రభాతవార్త:




రామగుండం3 ఏరియా జి.యం. కార్యాలయం నందు శుక్రవారం రామ గుండం3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ జి.రఘుపతి ఆధ్వర్యంలో ఏరియాలలోని వివిధ గనులు, విభాగాల అధికారులు, సంబంధిత సిబ్బందితో ఇంటర్నల్ ఆడిట్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రామగుండం రీజియన్ ఇంటర్నల్ ఆడిట్ విభాగం ఫైనాన్స్ మేనేజర్ పి.మోహన్ రావు మాట్లాడుతూ ఉద్యోగుల పదోన్నతులు, వార్షిక ఇంక్రిమెంట్లు, ఇన్‌ఔట్ మస్టర్లు, బేసిక్ ఫిక్సేషన్, స్టోర్స్ సామగ్రి నిర్వహణ, గృహ రుణంపై వడ్డీ చెల్లింపు, సివిల్ విభాగం కాంట్రాక్టు ఆర్డర్లు, ఉద్యోగుల రోజూ వారి వేతనాల చెల్లింపు, తక్కువ పని గంటలు, ఆకస్మిక తనిఖీలో ఉద్యోగుల హాజరు, గైర్హాజరు, మొదలగు అంశాలపై ఆడిట్ విభాగం వారు గమనించిన విషయాలు తెలియజేస్తూ వివరణ అడగగా, సంబంధిత గనులు, విభాగాల అధికారులు, సిబ్బంది వివరణ ఇచ్చారు. అదేవిధంగా భవిష్యత్తులో ఈ తరహా పొరపాట్లు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అమలు చేయాల్సిన విధానాలు చర్చించి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఇంచార్జ్ జనరల్ మేనేజర్ జి.రఘుపతి మాట్లాడుతూ ఆడిట్ విభాగం వారు తెలియజేసిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, భవిష్యత్తులో పొరపాట్లు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ ఎజీఎం పి.శ్రీనివాసులు, ఓ.సి.1 స్టోర్స్ ఇంచార్జ్ అజయ్ కుమార్, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి, అధికారులు ఎన్.రామకృష్ణ మతిన్ హుస్సేన్, విక్రమ్, సాయికృష్ణ, వివిధ గనులు, విభాగాల క్లరికల్ సిబ్బంది, ఆడిట్ విభాగం సిబ్బంది జ్యోతి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ వ్యక్తికి పరామర్శ

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన ప్రజా సంఘాల జేఏసీ నాయకులు పేట భాస్కర్‌కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయాలయ్యాయి. ఆయనను అంబేడ్కర్ నగర్‌లోని తన నివాసంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. ఆయన వెంట కోరుట్ల, మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, అంతడుపుల పుష్పలతనర్సయ్య, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, యూత్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్‌రెడ్డి, నాయకులు లచ్చన్న, నరేష్, గంగాధర్, రంజిత్, లక్ష్మణ్, అజయ్, జనార్ధన్, విజయ్, సందీప్, అశోక్, మధు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి, ప్రభాతవార్త

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన గుండేటి కళావతి రూ. 35వేలు, పెండెం ప్రమీల రూ. 23వేలు, చింతల పోషయ్య రూ. 20వేల విలువ గల చెక్కులు మంజూరీ కాగా వారిటి గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కెం జలేందర్‌గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి స్వామిగౌడ్, నాయకులు ముస్కెం కృష్ణ, ప్రేమ్‌సాగర్, నాగరాజు, శ్రీనాథ్, నర్సయ్య, మైనార్టీ అధ్యక్షుడు ఎండి.అన్వర్, నిలేష్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :
శివపార్వతులకు ఎంతో ప్రీతికరమైన కార్తీక పౌర్ణమిని గొల్లపల్లి మండల వ్యాప్తంగా గొల్లపల్లి, చిల్వాకోడూర్,లక్ష్మీపూర్,శ్రీరాములపల్లి,రాఘవపట్నం,రంగధాముని పల్లి,తిర్మలాపూర్ గ్రామాలలో భక్తులు ఘనంగా నిర్వహించారు.దీపాలంకరణతో ఆలయాలను అలంకరణ చేశారు.ఆలయాల్లో భక్తులు దీపాలు పేర్చి శివపార్వతులను భక్తిశ్రద్ధలతో పూజించారు.మండల కేంద్రంలో శ్రీభక్తాంజనేయ స్వామి దేవస్థానంలో విజయ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు.నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి భక్తులు పోసిన ఒడిబియ్యంతో భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమాలలో అర్చకులు,ఆలయ కమిటీ సభ్యులు, విజయ దుర్గాసేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



# వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

### పలు దేవాలయాల్లో భక్తుల రద్దీ

బీర్‌పూర్,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో తుంగూర్‌లో శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయం,కొల్వాయిలో శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయంలో ఉదయం వేళలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చి దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.ఉదయం నుండి రాత్రి వరకు భక్తుల సందడి కనిపించింది.భక్తులు ఇబ్బంది కలగకుండా ఎండోమెంట్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని అరవింద్‌నగర్‌లో నారాయణ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.వేడుకల్లో భాగంగా నారాయణ పాఠశాల జిఎం గోపాల్‌రెడ్డి,ఎజిఎం చైతన్యరావు,ఆర్ఐ సత్యరావు,ఈ కిడ్స్ కోఆర్డినేటర్ రవళి ప్రియ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్ల ప్రకాష్ మాట్లాడుతూ బాలల దినోత్సవం గొప్పతనాన్ని,భారతదేశ సమాజం నిర్మాణానికి నేటి బాలలే రేపటి పౌరులు అని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.కార్యక్రమంలో అకాడమిక్ డీన్ మనోజ్,విపి సంధ్య,కవిత,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కోటిలింగాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా

### -ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వెల్గటూర్,ప్రభాతవార్త :
శాతవాహనుల తొలి రాజధానిగా మహోజ్వ క్షేత్రంగా చరిత్ర పుటల్లో నిలిచిపోయిన కోటిలింగాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయానికి విప్ రాగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ,తెలంగాణ టూరిజం,పురావస్తు శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిధులు విడుదలకు కృషి చేసి కోటిలింగాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శైలేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రావు,మురళి,సందీప్‌రెడ్డి,రమేష్,నరేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## బీర్‌పూర్ మండలంలో ఘనంగా ధర్మజాగరణ రథయాత్ర

బీర్‌పూర్,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో ధర్మ జాగరణ రథయాత్ర ఘనంగా నిర్వహించారు.రాయికల్‌లో ప్రారంభమైన రథయాత్ర జగిత్యాల టౌన్,రూరల్ సారంగాపూర్ మండలం పూర్తిచేసుకొని బీర్‌పూర్ మండలానికి గ్రామలలో పర్యటించడం జరిగింది.బీర్‌పూర్ నర్సింహులపల్లి,తుంగూర్ గ్రామాలలో గ్రామస్తులు మంగళహారతులతో డప్పుల వాయిద్యాలతో రథయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు.శుక్ర,శని వారాలలో అన్ని గ్రామాలను కలుపుతూ హిందూ జాగరణ రథయాత్ర కొనసాగుతుందని తెలిపారు.

## శ్రీభగవాన్ బిర్సా ముండ జి బర్త్ అనివర్సిరీ సెలబ్రేషన్స్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామంలో నెహ్రూ యువ కేంద్రం జగిత్యాల ఆధ్వర్యంలో లక్ష్మీపూర్‌లోని మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే గర్ల్స్ కళాశాలలో శ్రీభగవాన్ బిర్సా ముండ జి బర్త్ అనివర్సరీ సెలబ్రేషన్స్ నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథులుగా చైల్డ్ లైన్ 1098 కోఆర్డినేటర్ శ్రావణ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మమత సఖి కేస్ సెంటర్ వర్కర్ శారదా మేడం కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ కౌన్సిలర్ లత పాల్గొని విద్యార్థులకు భగవాన్ బిర్సా ముండ మన భారత స్వాతంత్ర్యంకై ఎలా పోరాడారు పెత్తందారులు దొరల రాజరికంపై ఎలా ఉద్యమించారో వారి గుండు జాతుల భూ సమస్యల నివారణ చట్టాన్ని తీసుకురావాలని ఎలా పోరాడారో తెలిపారు.అనంతరం ఎస్సే డ్రాయింగ్,స్పీచ్ పోటీలు నిర్వహించడం జరిగింది.గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వాలంటరీ మారం గణేష్,యూత్ క్లబ్ సభ్యులు హరీష్ అరవింద్,రాహుల్ అభిశ్రీనాత్,ఇతరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్,మార్కెట్ కమిటీ చైర్మన్‌ను పరామర్శించిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



హైదరాబాద్ ఆర్టీసి క్రాస్‌రోడ్‌లో ఉన్న శ్రీకర ఆసుపత్రిలో జగిత్యాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్‌కి మోకాలు మార్పిడి చికిత్స జరిగింది.మాజీ మంత్రి జి.రాజేశంగౌడ్ విశ్వప్రసాద్ ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది.

# జగిత్యాల వార్త

## ఘనంగా గురునానక్ జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ఏక్ ఓంకార్ సందేశంతో మానవాళికి సమానత్వాన్ని ప్రబోధించిన సిక్కు మత స్థాపకులు గురునానక్ జయంతి సందర్భంగా టిఆర్‌నగర్‌లోని సిక్కులు 555 సంవత్సరాల వారి మొదటి గురువు గురునానక్ దేవ్ జి మహారాజ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిక్ కమిటీ సభ్యులు సర్దార్ ప్రేమ్‌సింగ్,సర్దార్ రాజుసింగ్,సర్దార్ రమేష్‌సింగ్,సర్దార్ ఉదయ్‌సింగ్,సర్దార్ జగదీష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని పురానిపేట్‌లో గల శ్రీశివ పంచయత్ లక్ష్మి నర్సింహస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం తులసి కళ్యాణంలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మినరసింహస్వామి ఉపసకులు అరుట్ల పూర్ణచంద్రచార్యులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు కార్తీక పౌర్ణమి సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి, దీపారదనతో పాటు శివునికి అభిషేకం చేశారు.ఈ కార్యక్రమనంతరం విచ్చేసిన భక్తులకు ఉసిరి చెట్టుకింద అన్న ప్రసాదాన్ని చేశారు.ఈ కార్యక్రమంలను ఆలయ సభ్యులు భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

### -ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి క్షేత్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కార్తీక వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ధర్మపురి క్షేత్రంలోని శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ఉదయం వేళలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు క్షేత్రానికి తరలివచ్చారు.స్థానిక భక్తులతో పాటు దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గోదావరి స్నానాలు ఆచరించి గోదావరి నదిలో దీపాలను వదిలారు.అనంతరం శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంతో పాటు అనుబంధ ఆలయాలను భక్తులు క్యూలైన్ల ద్వారా దర్శించుకున్నారు. వేలాదిమంది భక్తులు ఆలయానికి రావడంతో దేవాలయ ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయింది.దేవాలయ ప్రాంగణంలో ఉసిరిక చెట్టుకు పూజలు చేసి,బ్రాహ్మణులకు దీప దానం చేశారు.ఉదయం నుండి రాత్రి వరకు క్షేత్రంలో భక్తుల సందడి కనిపించింది.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిఐ రాం నర్సింహా రెడ్డి బందోబస్తు,భక్తులకు ఇబ్బంది కలుగకుండా మున్సిపల్ అధికారులు సౌకర్యాలు కల్పించారు.

## గూడూరులో బిర్సాముండా జయంతి

గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త



భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలను తుడుందెబ్బ ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు బస్టాండ్ సెంటర్ లోని కొమురంభీం విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిర్సా ముండా చిత్రపటానికి పూల మాలలు వేసి తుడుందెబ్బ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో తొలి పోరాట యోధుడు బిర్సా ముండా అని, పార్లమెంట్ సెంట్రల్‌హాల్‌లో ఆయన చిత్రపటం ఏర్పాటు చేయడం ఆయన ఔన్నత్యాన్ని చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్‌తో పాటు నాయకులు కొట్టెం ముఖర్జీ, లింగాల కిరణ్‌కుమార్, ఈసం మల్లిఖార్జున్, కొట్టెం వజ్జయ్య, ఏగ వజ్జయ్య, బిజ్జ నర్సింహరావు, రేగ విఘ్నేశ్వర్, దారం ఉదయ్ పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ

కొత్తగూడ నవంబర్ 15 ప్రభాతవార్త :

కొత్తగూడెం మండల కేంద్రంలోని గుంజేడు రోడ్ లో నూతనంగా వెలిసిన శ్రీ సీతారాముల పుణ్యస్థలంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజ, నగర సంకీర్తన, అయ్యప్ప స్వాములచే సీతారాముల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పుణ్యం స్థలం కు వచ్చిన భక్తులందరికీ దాదాపు 1500 మందికి అన్న ప్రసాదం చేశారు. పుణ్యస్థలం చేరుకున్న భక్తులు దేవుని దర్శించుకుని వారి కోరికలను తీర్చుకున్నారు. అయ్యప్ప స్వాముల ఆటపాట భక్తులను ఆశ్చర్యపరిచింది. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారాముల సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## భీమునిపాదం అభివృద్ధికి సహకరిస్తా

గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త



మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న భీమునిపాదం జలపాతం ప్రాంతాన్ని అభివృద్ధి పరచేందుకు తనవంతు సహకారమందిస్తానని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్, ములుగు జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం మండలంలోని భీమునిపాదం ప్రాంతాన్ని హుసేన్‌నాయక్ సందర్శించారు. ఆ ప్రాంతమంతా కలియదిరిగి అటవీ అధికారుల ద్వారా అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రముఖ దర్శనీయ ప్రాంతంగా క్రమంగా అభివృద్ధి చెందుతున్న భీమునిపాదం ప్రాంతంలో సందర్శకులకు అవసరమైన ఏర్పాట్లు లేకపోవడం వల్ల కొంత లోటు కనిపిస్తున్నప్పటికీ అటవీశాఖ ఆధ్వర్యంలో వారు తమ సాధ్యమైన రీతిలో కొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసారని, ఇంకా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ప్రాంతంలో పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాల్సిన దర్శనీయ ప్రాంతాలు ఉన్నాయని, వాటిపై కూడా దృష్టి సారిస్తున్నామని అన్నారు. పార్యాటక ప్రాంతాల అభివృద్ధి కొరకు కేంద్రం నుండి అవసరమైన నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. ప్రత్యేకించి భీమునిపాదం ప్రాంత అభివృద్ధికి తప్పక ప్రయత్నిస్తానని కటకంటే కొంత సమయం పడుతుందని అన్నారు. హుసేన్‌నాయక్ వెంట డిఎఫ్ఓ విశాల్‌తో పాటు పలువురు అటవీశాఖ అధికారులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు కల్వల విద్యార్థులు

కేసముద్రం, నవంబర్ 15, ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు మండలంలోని కల్వల ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ తెలిపారు. హన్మకొండ జెఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పోటీల్లో వీరు ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. కాగా ఈనెల 16 నుండి నిర్మల్‌లో జరిగే రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు తరలి వెళుతున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఇస్కాన్ ఆలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి మండలం లోని పెద్దాపూర్ గ్రామ శివారులో గల శ్రీ శ్రీ రాధా గోవర్ధన ధారి ఇస్కాన్ ఆలయం లో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా శ్రీ గోవర్ధనగిరి పూజ మహా మహో త్సవం, 108 రకాల నైవేద్యాలతో, వందల ఫలహారాలతో గోవర్ధన గిరి ఆకారం గల పర్వతాన్ని తయారు చేశారు. మహా హారతి, గోపూజ, హరినామా సంకీర్తనలు, నరహరి ప్రభుజీ ప్రవచనం, భక్తులకు మహా అన్నకూట మహా ప్రసాదాన్ని పంచి, భోజనాలు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తి పారవశ్యంతో హరి నామ భజనలు చేస్తూ నృత్యాలు చేశారు.

## ఘనంగా ఆదివాసి పోరాట యోధులు బీరసముండా 150వ జయంతి

కొత్తగూడ నవంబర్ 15 ప్రభాతవార్త :

భారత రాజ్యాంగం అమలు చేసిన ఆదివాసి చట్టాలను అమలు చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు కొట్టం ఉపేందర్ అన్నారు. మండల కేంద్రంలో స్పోర్ట్స్ స్కూల్ మీటింగ్ హాల్ నందు ఆదివాసి ప్రజా సంఘాలు, ఆదివాసి ఉద్యోగ సంఘాలు ఆదివాసి పోరాట యోధులు గారి 150వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా వట్టం ఉపేందర్ ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ నాయకులు దాట్ల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ 1875 నవంబర్ 15 గురువారం రోజున జార్ఖండ్ లోని ఉల్కి హత్ గ్రామంలో జన్మించాడు, తల్లి కర్మాముండ తండ్రి సూదన్ ముండా దంపతులకు మూడవ సంతానం బృహస్పతి వారం (గురువారం) జన్మించాడని అన్నారు. గొర్రెలుమేకలను మేపుతూ అందరి పిల్లలతో పాటు అడవికి వెళ్లేవాడు నేలపై అందంగా బొమ్మలు గీసేవాడు పిల్లనగ్రోవి (మురళి వంశీ) వాయించేవాడు మధుర స్వరాన్ని పశుపక్షాదులే కాదు బాటసారులు కూడా కాసేపాగి విని ఆనందించేవారు అతన్ని అంత చిన్న కృష్ణుడు అవతరించారని భావించేవారు. బిర్సా ముండా జయపాల్ నాదు అనే అతని వద్ద వీధి బడి లాంటి పాఠ. కార్యక్రమంలో ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు పూనెం సందీప్ మల్లెల సారయ్య మల్లెల రాము సిద్ధబోయిన భాస్కర్ ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు వట్టం సాయిల్ వ్యాస వీరస్వామి సిద్ధబోయిన బిక్షం వాసం కిసెందర్ రేగ రమేష్ పాల్గొన్నారు

## పోరాట యోధుడు బిర్సా కు నివాళి

కొత్తగూడ నవంబర్ 15 ప్రభాతవార్త :

నవంబర్ 15న బిర్సా ముండా జయంతి సందర్భంగా కొత్తగూడ మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో విస్మరించబడిన ఆదివాసీ యోధులను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం సముచితంగా ఉందని ఎం ఈ వో పేర్కొన్నారు. బిర్సా ముండా జయంతిని జన్ జాతీయ గౌరవ్ దివస్ గా పాటించడం అందరికీ గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్ధబోయిన బిక్షం, వన ప్రేమి డాక్టర్ పుల్సం సాంబయ్య, గట్టి సమ్మయ్య, సీఆర్పి మంకీ డి ఉపేందర్, వీరలక్ష్మి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

కేసముద్రం, నవంబర్ 15, ప్రభాతవార్త

ఎమ్మార్పీఎస్ కేసముద్రం గ్రామశాఖ నూతన కార్యవర్గ ఎన్నికలను శుక్రవారం నిర్వహించినట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్‌కుమార్ తెలిపారు. అధ్యక్షుడిగా వల్లందాస్ మహేష్, ఉపాధ్యక్షులుగా పందుల శ్రీను, మాసని ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా ప్రేమ్‌కుమార్, కార్యదర్శులుగా గుండేటి యాకన్న, బిర్రు సాంబయ్య, కొమ్ము యాకన్న, కడారి నాగయ్య, కోశాధికారిగా పందుల సాగర్‌లు ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాలెపాక శంకర్, మందుల సంజీవ, వల్లందాస్ నవీన్, అజయ్, కళ్యాణ్, కొమ్ము సునీల్, కార్తీక్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గంతో ప్రతిజ్ఞ చేయించారు.

# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## ఘనంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావునివాసంలో వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత టెక్స్టైల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఆధ్వర్యంలో శుక్రవారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, కల్లెడ గంగాధర్, బైండ్ల శ్రీకాంత్, ముద్దం ప్రశాంత్, రాజు, అమ్ముల పవన్, సమీర్ సర్కార్, మజీద్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తేజస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



## బాలల దినోత్సవ వేడుకలు

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :

బాలల దినోత్స వ కార్యక్రమం సందర్బంగా జగిత్యాలలోని సిఎస్ఐ ఎంపిపిఎస్ ప్రైమరీ స్కూల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ బి. వినోద్‌కుమార్, ఫౌండేషన్ చైర్మన్ ఎ. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బి. కరుణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. పిల్లలకు డ్రాయింగ్, గేమ్స్ నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## రామాలయంలో కార్తీక పౌర్ణమి దిపోత్సవం

గంగారాం నవంబర్ 15 ప్రభాతవార్త

గంగారాం మండలంలోని కోమట్లగూడెం కోదండ రామాలయం తో పాటు పలు ఆలయాల్లో కార్తీక పౌర్ణమి సందర్బంగా ఆలయాల్లో దిపోత్స వం కార్య క్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామాల్లో ఆడపడుచులు ఆలయాల్లో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు కోరిన కోర్కెలు తీరాలని ఆ రాములవారి దేవుడిని వేడుకున్నారు అనంతరం ఇంటి ఆవరణలో జిడికంటి రాములవారి ప్రసాదం పిల్లలకు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో పూజారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

గిరిజనులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా 150 జయంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వేడుకలు నిర్వహించారు. బిర్సా ముండా చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ధర్తి ఆబ జన జాతీ య గ్రామ ఉత్కర్ష అభియాన్ గిరిజన సంక్షేమం,సంకల్పం నుంచి సత్వర ఆచరణ దిశగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా అని కొనియాడారు. దేశంలోని 63,843 గిరిజన గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రూ. 79,156 కోట్లతో రానున్న ఐదేళ్లలో కనీస వసతులు కల్పించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అధికారులు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో గిరిజనుల ఆర్థిక అభివృద్ధి, వసతి, విద్యా, ఉపాధి కల్పన కోసం ఈ పథకాన్ని బిర్సా ముండా జయంతి సందర్భంగా ప్రారంభించిందని వెల్లడించారు. ఖే లో ఇండియా జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో గిరిజన విద్యార్థిని మలావత్ సౌందర్య బంగారు పతకం సాధించడంతో ఆమెను ప్రత్యేకంగా అభినందిం చారు.



రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో పలు పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అధికారులు అభినందించి, రానున్న రోజుల్లో కూడా అన్ని పోటీల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో డబ్ల్యూ ఓ జనార్ధన్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలకు సిపిఎం సిద్ధమవుతోంది

**- సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు స్కైలాబ్ బాబు**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ప్రజా పోరాటాలకు సిపిఎం సిద్ధం అవుతుంది అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు అన్నారు.సీపీఎం సిరిసిల్ల పట్టణ మహాసభలు ఆర్ఎంపి భవన్ లో శ్రీరాం సదానందం అధ్యక్షతన నిర్వహించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి శ్రీరాం సదానందం జెండా ఆవిష్కరణ చేసారు ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకి సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు అలాగే బడా పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తు ఉన్నారని అన్నారు. ఆదానీ అంబానీ ఆస్తులను పెంచుకుంటూ పోతున్నారు ఈ దేశంలో మతోన్మాద శక్తులను దేశంలో పెంచుతూ ముస్లింల మధ్య క్రిస్టియన్ల మధ్య హిందువుల మధ్య తగాదాలు పెడుతూ బీజెపి ప్రభుత్వం లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. ఈ మతోన్మాద శక్తులను గత ఎన్నికలలో ప్రజలు మోడీకి వ్యతిరేకంగా తీర్పునిచ్చారు మోడీ ఎన్నికలలో ప్రచారంలో భాగంగా 400 సీట్లు వస్తాయని మూడోసారి 400 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రగల్భాలు పలికారు కానీ పార్లమెంట్లో సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి 270 మ్యాజిక్ ఫిగర్ ను కూడా దాటలేకపోయింది కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో సీతారాం ఏచూరి గారి ఆధ్వర్యంలో ఇండియా బ్లాక్ ను ఏర్పాటు చేసి మోడీకి కట్టడి చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైంది. కేవలం ఉచిత బస్సు 500 రూపాయలకే గ్యాస్ ఉచిత విద్యుత్తు అని చెప్పి ప్రకటించారు అవి కూడా ప్రజలకు అందరికి అందడంలో విఫలమైంది అన్నారు. చాలామందికి ఉచిత విద్యుత్ అందడం లేదు 500 రూపాయల గ్యాస్ అందడం లేదు అలాగే వృద్ధాప్య పింఛన్లు 2000 నుంచి 4000 రూపాయలకు పెంచుతామని చెప్పి అవి కూడా పెంచలేదన్నారు. ఇందిరమ్మ ఇల్లులు ఇస్తామని చెప్పారు. సంబంధించిన ప్రతిపాదనలేమి పెట్టడం లేదు ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులు తీసుకునే విధానాన్ని చేయకుండా యాప్ ద్వారానే అప్లై చేసుకోవాలని చెప్పి చెబుతున్నారు ఇండ్లకు కూడా అర్హులని దరఖాస్తు చేసుకోకుండా ఉండన్నారు. ప్రభుత్వం వార్డు సభల ద్వారా అర్హులను గుర్తించాలని వారికే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని అలాగే సొంత స్థలం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి ఇంత మటుకు కూడా అవి కూడా అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తా ఉంది వీటన్నిటి సమస్యల మీద రాబోవు కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలకు సిద్ధమవుతుందని స్కై లాబ్ బాబు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ ,కోడం రమణ ,ఎగమంటి ఎల్లారెడ్డి ,సూరం పద్మ ,జవ్వాజి విమల ,గురిజాల శ్రీధర్ ,శ్రీరాం సదానందం సీపీఎం జిల్లా నాయకులు సిరిమల్ల సత్యం, ఎలిగేటి రాజశేఖర్,ఉడుత రవి ,నక్క దేవదాస్, గుండు రమేష్,ఒగ్గు గణేష్ ,జిందం కమలాకర్, బెజుగం సురేష్ తదితరులు పాల్గొన్నారు

# వచన కవిత పోటీలలో విద్యార్థి ప్రతిభ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం శ్రీమతి కోదూరు శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవం తెలంగాణ సారస్వత పరిషత్తు వారు నిర్వహించిన వచన కవిత పోటీల్లో గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి నర్మాల జోగేశ్వర్ బహుమతి గెలుపొందారు. 500 రూపాయల నగదు తో పాటు ప్రశంసా పత్రంను సాహితీ వేతలు శివారెడ్డి , వరప్రసాద్ కె వి రమణాచారి చేతులమీదుగా తెలంగాణ సారస్వత పరిషత్తు డా. దేవులపల్లి రామానుజరావు లు విద్యార్థికి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. హైదరాబాదులోని ఆబిడ్స్ కళామందిర్ లో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. బహుమతి గెలు చుకున్న విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యా య బృందం అభినందించారు.

# సిరిసిల్ల అయ్యప్పస్వామి దేవస్థానంలో ధ్వజారోహణము కార్యక్రమం

సిరిసిల్ల ప్రభాతవార్త :



సిరిసిల్ల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవ స్థానంలో శుక్రవారం రోజు దేవాలయం వ్యవస్థాపక ట్రస్ట్ చైర్మన్ శ్రీ శ్రీ శ్రీ పూజ్యులు దైవ స్వరూపులు రాచ విద్యాసాగర్ గురుస్వామి ఆధ్వర్యంలో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు.అలాగే అయ్యప్పస్వామి దేవస్థానంలో శుక్రవారం రోజు నుండి అయ్యప్ప దీక్షాపరులకు మహా అన్నదాన కార్యక్రమం అయ్యప్ప స్వాములకు మొదలవుతుంది.నేటి నుండి నిర్విరామంగా నవంబర్ 15 నుండి జనవరి 13 వరకు ఈ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి భక్తులు,ప్రజలు విరివిరిగా వస్తురూపేనా,ధన రూపేనా విరాళాలు ఇచ్చి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు అని అన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవస్థానం ట్రస్ట్ చైర్మెన్ రాచ విద్యాసాగర్ గురుస్వామి మరియు ధర్మకర్తలు కూన సురేష్,దుబ్బా విశ్వనాథం, మడుపులింగారెడ్డి,కల్లూరి రాజు,ఎర్రం శంకర్,బోప్ప దేవన్న,కొండినారాయణ,అన్నల్ దాస్ అనిల్,గడ్డం నాగరాజు, పులి శ్రీనివాస్ మరియు అయ్యప్ప స్వాములు సిరిసిల్ల పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




# వైభవంగా కార్తీక పర్వదిన వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కార్తీక పర్వదిన వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండలంలో వైభవంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పర్వదిన వేడుకలను పురస్కరించుకొని పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయాలకు తరలి వెళ్లి కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. పెద్ద ఎత్తున భక్తులు కార్తీక దీప వేడుకలలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# బియ్యం వితరణ చేసిన కౌన్సిలర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త :



సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్ కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన అక్కపెల్లి రాజవ్వ అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం స్థానిక కౌన్సిలర్ కల్లూరి రాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, కొక్కుల నర్సయ్య,కోడూరి మల్లేశం, అడిగొప్పుల దేవదాస్,లింగంపెల్లి దేవయ్య,కొండి రాజు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భక్తులు పలు ఆలయాలలో పెద్ద ఎత్తున దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. శివనగర్ శివాలయంలో భక్తులు తెల్లవారుజాము నుండి జలాభిషేకాలు నిర్వహించారు అనంతరం కార్తిక దీపాదనలు అర్చకులకు అందజేశారు. విశ్వనాథ ఆలయం శివనగర్ శివాలయం పలు ఆలయాలలో భక్తులు పెద్ద ఎత్తున కార్తీక పౌర్ణమి వేడుకలను జరుపుకున్నారు సాయంత్రం శివనగర్ శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి. పెద్ద ఎత్తున దీపాలను వెలిగించారు.

# శైవక్షేత్రాలకు.. పోటెత్తిన భక్తులు



# శైవక్షేత్రాలకు.. పోటెత్తిన భక్తులు



## భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు



జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
కార్తిక మాసంలో వచ్చే పౌర్ణమి రోజున ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే కార్తిక పౌర్ణమి వేడుకలను శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో భక్తులు ఘనంగా నిర్వహించారు. కార్తికమాసంను భక్తులు పవిత్రమాసంగా భావిస్తారు. ఈ మాసంలో శివునికి, కృష్ణునికి, విష్ణుమూర్తికి ఇష్టమైన మాసంగా భక్తులు భావిస్తారు. కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలు తమ ఇళ్లను దేదీవ్యమానంగా అలంకరించికుని ఇంటి ముందు ముగ్గులు వేసారు. తులసిచెట్టు వద్ద ఉసిరికొమ్మను పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని విశ్వేశ్వర (శివాలయం), ఆబాది జమ్మికుంటలోని మహాలింగేశ్వరస్వామి ఆలయం, శ్రీ లక్ష్మిగణపతి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, వీణవంకలోని శివాలయం, హుజురాబాద్‌లోని పలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని, సుఖ సంతోషాలతో, సుభిక్షంగా జీవించాలని వేడుకున్నారు. దేవాలయాల వద్ద గల తులసిచెట్టు వద్ద మహిళలు దీపాలను వెలిగించారు. వేద పండితులకు ఉసిరితో దీపదానం నిర్వహించారు. కార్తిక మాసంలో పవిత్రమైన పౌర్ణమి రోజు పురస్కరించుకుని, పలువురు తమ ఇళ్ల వద్ద సత్యనారాయణ వ్రతాలను నిర్వహించుకుని, బంధువులు, కుటుంబ సభ్యులకు భోజనం ఏర్పాటు చేసారు. సాయంత్రం ఇంటి ముందు దీపాలను వెలిగించి టపాకాయలను కాల్చారు.

# అణగారిన వర్గాల గొంతుక ప్రొఫెసర్ సాయిబాబా

### సాయిబాబా మృతి రాజ్యం చేసిన హత్యే..



జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
అణగారిన వర్గాల గొంతుకగా ప్రొఫెసర్ సాయిబాబా నిలిచాడని, ఆయన మృతికి కేం ద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఆయనది రాజ్యం చేసిన హత్యగా భావించాలని సభకు హజరైన ప్రదాన వక్తలు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి, వేణుగోపాల్‌లు ప్రభుత్వాల చర్యలను తీవ్రంగా దుయ్యబట్టారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ప్రొఫెసర్ సాయిబాబా సంస్మరణ సభకు ప్రజా సంఘాల జెఏసి నాయకులు ఆవునూరి సమ్మయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీక్షణ ఎడిటర్ ఎన్ వేణుగోపాల్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయబాబా ఆయన శారీరకంగా దివ్యాంగుడైనప్పటికి, పాలక ప్రభుత్వాలు కక్ష పూర్వకంగా వ్యవహరించి, మానసికంగా హింసించి, ఒక గొప్ప వ్యక్తిని ఆయన అణగారిన వర్గాల ప్రజల గొంతుకను హత్య చేసారని వారు తీవ్రంగా దుయ్యబట్టారు. సాయిబాబాను అన్యాయంగా ఉప చట్టం కింద అరెస్టు చేసి, 10ఏళ్ల అత్యంత కఠినమైన అండా సెల్లో నిర్బంధించడం వల్లే ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిన్నదని, ఆయన మరణానికి కారణమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రపంచ దేశాలకు తలొగ్గి, ఉగ్రవాదాని అనిచివేసే ఉద్దేశంతో ఎన్నో ప్రమాదకరమైన చట్టాలను తీసుకువచ్చినప్పటికి, ఆ చట్టాలను దేశంలోని వామపక్ష ఉద్యమాలను అనిచివేయడానికి ప్రయోగించిందన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబా కవిగా, రచయితగా, ఉపన్యాసకుడిగా, అణగారిన ప్రజల గొంతుకగా ఆయన నిలబడడాన్ని రాజ్యం జీర్ణించుకోలేకపోయిందని, వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. దేశంలోని ఆదివాసీలు, దళితులు, నిరుపేదల పక్షాన సాయిబాబా నిటరుగా నిలబడిన తీరు పాలకులకు నిద్రపట్టకుండా చేసిందన్నారు. రాజ్యాంగ పరిధిని అతిక్రమించి, పాసిస్టు పాలకులు సాయిబాబాపై ఉక్కుపాదం మోపి, కుట్ర పూరిత వ్యూహాన్ని రచించి, అత్యంత క్రూరంగా అమలుపర్చిన విధానం మనముందే జరిగిపోయిందని వేణుగోపాల్, వెంకట్‌రెడ్డిలు వాపోయారు. సాయిబాబా విషయంలో దేశ న్యాయవ్యవస్థ తనకున్న స్వయం ప్రతిపత్తిని కాపాడుకోలేక పోయిందన్నారు. సాయిబాబాను ముమ్మాటికి రాజ్యం చేసిన హత్యే చేసిన హత్యేనని, అందులో మొదటి దోషి చిదంబరం అని, ఆయన తెచ్చిన చట్టానికి పదునుపెట్టి, దాన్ని ప్రశ్నించే గలాలను అణిచివేసేందుకు దుర్వినియోగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం మరోక దోషి అని వేణుగోపాల్, వెంకట్‌రెడ్డిలు ఆరోపించారు. సాయిబాబా తాను నడవలేకపోయిన ప్రజా ఉద్యమాలకు నడక నేర్పిన నిజమైన విప్లవకారుడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవారెడ్డి మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం, తుది వరకు రాజీలేని పోరాటం సాగించిన సాయిబాబా నిబద్ధత, అంకితభావం మనందరికి స్ఫూర్తిదాయకమని వాసుదేవారెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ముక్కెర రాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్య శక్తుల ప్రతీకగా సాయిబాబాను ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు బొబ్బి, రామంచ భరత్, జీడి సారయ్యలు ఆలపించిన విప్లవ గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో ప్రొఫెసర్ సాయిబాబా కుమార్తె మంజీరా, ప్రజా సంఘాల నాయకులు పొడిశెట్టి వెంకట్రాజం, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, జైపాల్‌రెడ్డిలతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

### జమ్మికుంట పాత మార్కెట్‌లో.. వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎసిపి శ్రీనివాస్‌జీ



జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో గత 15రోజులుగా జమ్మికుంట వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుల నుండి నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. శుక్రవారం హుజురాబాద్ ఎసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ, జమ్మికుంట సిఐ వరంగంటి రవి, ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని సందర్శించి, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారితో స్వయంగా మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఎసిపి శ్రీనివాస్‌జీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం రైతుల నుండి నేరుగా ప్రభుత్వ మద్దతు ధరకు వరిధాన్యం కొనుగోలు చేస్తున్నదని, సన్నరకం వరిధాన్యానికి అదనంగా 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నదని, రైతులు గ్రామాలలో దళారులను ఆశ్రయించకుండా, ప్రైవేట్ వ్యక్తులకు అమ్మి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేం ద్రాలలోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని, పలు గ్రామాల రైతులకు హుజురాబాద్ ఎసిపి శ్రీనివాస్‌జీ విజ్ఞప్తి చేసారు. వడ్ల కొనుగోళ్లను సహకారం సెంటర్ నడుపుతున్న సిబ్బంది, సకాలంలో కొనుగోలు పూర్తి చేయాలని వారికి సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్గిన అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎసిపి శ్రీనివాస్‌జీ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆరోగ్యం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రైవేటు హాస్పిటల్ ల పై చర్యలేవి

నవంబర్ 15, ప్రభాతవార్త బాలసముద్రం :
హనుమకొండ: వైద్యం పేరుతో వ్యాపారం నిర్వహిస్తూ ప్రజలను దోచుకుంటున్న హనుమకొండ నగరంలోని ప్రైవేట్ హాస్పటల్ పై చర్యలేవని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి డి. తిరుపతి ప్రశ్నించారు. హనుమకొండ రాంనగర్ సుందరయ్య భవన్లో డివైఎఫ్ఐ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా తిరుపతి మాట్లాడారు. నగరంలో ప్రవేటు హాస్పటల్ లు రెచ్చిపోతున్నాయని, వైద్యం, టెస్టులు, స్కానింగ్ ల పేరుతో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రైవేటు హాస్పటల్లో ఫీజులు నియంత్రణకు చట్టం లేకుండా పోయింది, ప్రభుత్వం కనీస ఫీజులను నిర్ణయించాలని, ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో కూడా పొందపరచడం లేదని, ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజులను పెంచుకొని, హాస్పిటల్కు వచ్చే రోగులను దోచుకుంటున్నారు,





# ఏఐటీయూసీ నాయకుల వ్యాఖ్యలు హాస్యాస్పదం

**. ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి.**

రామగిరి ప్రభాతవార్త:



ఏఐటియుసి అధ్యక్షులు సీతారామయ్య చేసిన వాఖ్యాలను ఐ ఎన్ టి యు సి తరపున ఖండిస్తున్నామని ఆర్ జి త్రీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సెంటినరీ కాలనీలోని ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణిలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో రాజకీయ జోక్యం పెరిగిందని అనడం హాస్యాస్పదం అన్నారు.సింగరేణి డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని మాట్లాడడం విడ్డూరంగా ఉన్నదన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కొరకు, సింగరేణిలో కార్మికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కొరకు కాంగ్రెస్ పార్టీ మరియు ఐ ఎన్ టి యు సి యూనియన్ నాయకులు సెక్రటరీ జనరల్,మినిమం వేజ్ బోర్డ్ కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు కార్మిక పిల్లల భర్తీ కొరకు పెంచడం, నైనీ బ్లాకును ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఒడిస్సాకు పోయి అక్కడి ముఖ్యమంత్రి తో మాట్లాడి దాన్ని ఓపెన్ చేయించడం, పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖనిలో మంత్రి శ్రీధర్ బాబు , ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ చొరవతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సింగరేణి కార్మికుల శ్రేయస్సు కోరి పెట్టించడం రాజకీయ జోక్యమా అని అన్నారు. మేడిపల్లి ఓసిలో 500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ పెట్టించడం,జనక్ ప్రసాద్ కార్మికుల శ్రేయస్సు కోరి 200 గజాల ఇంటి స్థలాలు ఇయ్యాలని కోరడం, దానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించడం రాజకీయ జో క్యమా అని ఎద్దేవా చేశారు.కార్మికుల శ్రేయస్సు కోరి సెంటనరీ కాలని నుండి గోదావరిఖనికి ఫోర్ వే రోడ్డు వేయాలని శ్రీధర్ బాబు సి అండ్ ఎమ్ డి ని కోరడం , సెంటినరీ కాలనీలో కార్మికులకు నీటి సమస్య వచ్చి ఇబ్బందిగా ఉంటే శ్రీధర్ బాబు సి అండ్ ఎండి తో మాట్లాడి సమస్య పరిష్కరించాలని చెప్పడం ఇవన్నీ కార్మికుల సంక్షేమం కోసం కాదని మండిపడ్డారు. సింగరేణి భవిషత్ బాగుండాలని కార్మికుల సంఖ్య పెరగాలని కొత్త బావులు తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నించడం, అసలు ఏ ఆలోచనతో మాట్లాడుతున్నారు, కార్మికుల శ్రేయస్సు కొరకు కార్మిక ప్రాంత అభివృద్ధి కొరకు సింగరేణి భవిష్యత్తు కొరకు ముఖ్యమంత్రి , ఉపముఖ్యమంత్రి , మంత్రి శ్రీధర్ బాబు వీళ్ళందరూ కూడా సింగరేణి సంస్థ కోసం, కార్మిక కుటుంబాల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. కార్మిక సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకపోయి పరిష్కరించే విధంగా మా నాయకుడు జనక్ ప్రసాద్ కృషి చేస్తున్నారన్నారు.మీరు చేసిన తప్పుడు వాఖ్యాలను ఐ ఎన్ టి యు సి తరపున ఖండిస్తున్నామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, బ్రాంచ్ కార్యదర్శులు ఎన్ శ్రీనివాసరావు, సాయి కృష్ణ, పిట్ కార్యదర్శులు మండల కొమురయ్య, రామిల్ల మనోహర్, ఈ సదానందం, పివి గౌడ్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేస్తే చర్యలు తప్పవు

**-ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి**

**- పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

ప్రభాత వార్త, ఎలిగేడు:

ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేసి రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం ఎలిగేడు నర్సాపూర్ దూళికట్ట గ్రామాల్లో వరి ధాన్యము కొనుగోలు కేంద్రాలను సమగ్ర సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన తేమ శాతము17 ఇప్పుడు రాగానే కొనుగోలు చేయాలని ఆదేశించారు ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు తరలించి రైతులకు ధాన్యము డబ్బులు సకాలంలో అందేలా చూడాలన్నారు ధాన్యము కొనుగోలు వివరాలను100 ట్యాబ్ లో ఎంటి చేయాలని సూచించారు రైతులు పండించిన సన్నరకం వడ్లను పరిశీలించి రైస్ మిల్లుల వద్ద అధికారులు పర్యవేక్షించాలన్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తప్పులు లేకుండా పూర్తి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు ఏ కుటుంబము మిస్



కావద్దని సూచించారు వీరి వెంట అదనపు డిఆర్డిఏ తహసిల్దార్ బషీరుద్దీన్ ఎంపీడీవో భాస్కరరావు ఏపీఎం సుధాకరులతోపాటు ఎనిమినేటర్లు పాల్గొన్నారు

# సమావేశాలు జరగకనే పెండింగ్‌లో కార్మికుల సమస్యలు

**- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సీతారామయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో కొన్ని సంవత్సరాలుగా స్ట్రక్చర్, చైర్మన్ లెవెల్, డైరెక్టర్ లెవల్ సమావేశాలు జరగకనే కార్మికుల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన తరువాత సింగరేణి యాజమాన్యంకు లేఖలు రాయడం వల్లనే ఈ నెల 28న కొత్తగూడెంలో స్ట్రక్చర్ సమావేశం ఏర్పాటు చేయనుందని తెలిపారు. ముఖ్యంగా డిస్మిస్ అయిన వారికీ ఉద్యోగాలు ఇవ్వాలని, మారుపేర్లు ఉన్న డిపెం డెంట్లకు ఉద్యోగాలు కల్పించాలని, మైనింగ్, ట్రేడ్స్‌మెన్, ఈపి ఆపరేటర్లకు మెడికల అన్‌ఫిట్ అయితే సూటబుల్ జాబ్ ఇవ్వాలని, అలవెన్స్‌లు పెంచాలని, ఇన్‌సెంటివ్‌లు ఇవ్వాలని ఈ సమావేశంలో యాజమాన్యంతో చర్చిస్తామని తెలిపారు. కార్మికుల అంగీకారంతో మెంబర్ షిప్ యాజమాన్యంతో రికవరీ చేయించడం జరిగిందని, ఈ విషయంలో కొన్ని కార్మిక సంఘాలు అవగాహన లేకుండా విమర్శలు చేస్తూ కార్మికుల తప్పుదోవ పట్టిస్తూ ఎఐటియుసిని బదునాం చేసేందుకు చూస్తున్నాయని అన్నారు. దీనిపై అభిప్రాయాన్ని తెలపాలని నోటీసు బోర్డులో పేర్కొన్న కార్మికుల ఎవరూ ఈ విషయాన్ని పట్టించుకోలేదని, కార్మికుల అంగీకారంతో రికవరీ జరిగిందని దీన్ని బట్టి చూస్తే స్పష్టమవుతుందని అన్నారు. ఇక కాంగ్రెస్ పాలనలో సింగరేణి పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్లు అయ్యిందని, అభివృద్ధి పనుల పేరుతో సింగరేణి సొమ్ము లూటీ చేస్తున్నారని, ఇది సరైంది కాదని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, ఆరెపల్లి పోశం, బాజీ సైదా, ఎం.ఎ.గౌస్, మద్దెల దినేష్, చిప్ప నర్సయ్య, గండి ప్రసాద్, ఆకునూరి శంకరయ్య, తాని రాజబాబు, గొడిశెల నరేష్, బుర్ర భాస్కర్ తదితరులున్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి ప్రభాతవార్త :



ఆర్టీసీ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి కి చెందిన విలేకరి మహమ్మద్ పాష గోదావరి ఖని డిపో మేనేజర్ బిక్షపతి కి ఫిర్యాదు చేశాడు. తాను పనిచేస్తున్న పత్రికలో అక్రిడిటేషన్ కార్డు, బస్సు పాసు పొందానని, కొంతకాలంగా సద్వినియోగం చేసుకుంటూ వస్తు న్నానని గురువారం రాత్రి కరీంనగర్ కోర్టు చౌరస్తా వద్ద రాజధాని బస్సు ఎక్కానని బస్సు డ్రైవర్ రంగయ్యకు నా గుర్తింపు పొందిన అక్రేడేషన్ కార్డు, బస్సు పాసు చూయించినప్పటికీ బస్సు దిగాలని ఒత్తిడి చేయడంతో మధ్యలోనే బస్సు దింపాడని ఆరోపించాడు. అర్ధరాత్రి అని చూడకుండా బస్సు దింపి అవమానించాడని, బస్సు పాస్ ఉన్నప్పటికీ డ్రైవర్ ప్రవర్తన వల్ల ఇబ్బందికి గురయ్యానని ఇలాంటి సంఘటనలు మరల పునరావత్వం కాకుండా డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్కు ఫిర్యాదు చేశాడు

# జిఎంను కలిసిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం కమిటీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బండి వెంకటయ్యను సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆర్జీ 2 ఏరియా కమిటీ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిఎంకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. డిజిఎం, పర్సనల్ అధికార ప్రతినిధి, అసోసియేషన్ లైసన్ ఆఫీసర్ అనిల్ కుమార్, సంఘం వైస్ ప్రెసిడెంట్ బొక్కల శ్రీనివాస్, బ్రాంచ్ సెక్రటరీ జూపాక శ్రీనివాస్, సెంట్రల్ కమిటీ నాయకుడు దాసం సురేందర్, కోలా కనకయ్య, పుల్లూరి సంజీవ్, పానుగంటి రాజలింగు, పోచయ్య, శివ శంకర్ తదితరులున్నారు.

# ఉదారతను చాటుకున్న వ్యాపార వేత్త

**- తబితా ఆశ్రమ నిర్మాణానికి రూ.50వేల చెక్ అందజేత**

**- ఆశ్రమ పిల్లలకు స్వెటర్స్, నూతన బట్టల పంపిణీ**

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనికి చెందిన వ్యాపారవేత్త అనిత క్రాంతి కుమార్ తన ఉదారతను చాటుకున్నాడు. తన చిన్న కూతురు క్రితి నందన జన్మదినం సందర్భంగా రామగుండం తబితా ఆశ్రమ నిర్మాణానికి రూ.50వేల చెక్‌ను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేతుల మీదుగా ఆశ్రమ నిర్వహకులు భూక్య విమల దేవేందర్‌కు అందజేశారు. అనంతరం తబితా ఆశ్రమంలో పిల్లల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం పిల్లలకు స్వెటర్స్, నూతన బట్టలను పంపిణీ చేసి, భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యాపారవేత్త అనిత క్రాంతి కుమార్ మాట్లాటడుతూ తబితా ఆశ్రమంకు తమవంతు సహాయ, సహాకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెంట రాజేష్, అనిత క్రాంతి కుమార్ కుటుంబ సభ్యులున్నారు.

# సామూహిక సత్యనారాయణ వ్రతాలు

ప్రభాతవార్త ఎలిగేడు:

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఎలిగేడు మండలం రాముల పల్లెలోని శ్రీ నాగ లింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలను అత్యంత వైభవంగా నిర్వహించారు వ్రతములో 40జంటలు మంగళహారతి పొట్టు తీయని కొబ్బరికాయలు బియ్యం పూజ కొబ్బరికాయలతో వ్రతంలో పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని నిర్వహించారు అనంతరం అన్న ప్రసాదం వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కాసర్ల సంజీవరెడ్డి వైస్ ప్రెసిడెంట్ నరేష్ సభ్యులు కాసర్ల రామ్ రెడ్డి కల్వల గోపాల్ రెడ్డి ప్రతాపరెడ్డి వేల్పుల కొమరయ్య సిద్ధి తిరుపతి కనకయ్య మల్లారెడ్డి గోపి సురేందర్ రెడ్డి మల్లేష్ కనకయ్యలతోపాటు భక్తులు పాల్గొన్నారు

## పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# మాలలను రెచ్చగొడుతున్న ఎమ్మెల్యే వివేక్

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:



మాలలను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి రెచ్చగొడుతున్నారని మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటగిరి పాపయ్య, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య ఆరోపించారు. ప్రెస్ క్లబ్లో శుక్రవారం మాట్లాడుతూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ ఆయా రాష్ట్రాలు చేసుకోవచ్చని ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ మాలలను రెచ్చగొడుతున్నారని సుప్రీంకోర్టు తీర్పు రాగానే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ చేపడతామని నిండు సభలో మాట్లాడారని, కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కాంగ్రెస్ విధానాన్ని వ్యతిరేకిస్తున్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ ను ఏమనాలని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా ఎమ్మెల్యే అయిన వివేక్ కు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించడం తెలియదా అని నిలదీశారు. మాలల పక్షాన పోరాడాలని అనుకుంటే ఎమ్మెల్యే పదవికి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి అప్పుడు పోరాడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో సంకనపల్లి లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ కాంపల్లి ప్రభాకర్, తాళ్లపల్లి అంజయ్య, బచ్చలి రాజయ్య, కట్కూరి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# టిపీసీసి ఆధ్వర్యంలో న్యాయవాదుల వ్యాసరచన పోటీలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త :



రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ న్యాయ విభాగం చైర్మన్, పొన్నం అశోక్ గౌడ్ నేతృత్వంలో తెలంగాణ వ్యాప్తంగా న్యాయవాదుల కోసం ఈ నెల 20న వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు టిపిసిసి స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ వరలక్ష్మి తెలిపారు. ఈ మేరకు సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో కలిసి వ్యాస రచన పోటీల పోస్టర్ ను ఆవిష్కరించారు. ప్రస్తుత కాలంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి రాజ్యాంగం ఆవశ్యకత అనే అంశం పై నిర్వహించే వ్యాస రచన పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలని, రాజ్యాంగ ప్రాముఖ్యత పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశ్యంతో టీపీసీసీ న్యాయ విభాగం ఆధ్వర్యంలో పోటీలను నిర్వహిస్తున్నట్లు వరలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పడాల శ్రీరాములు, న్యాయవాదులు నేరెళ్ళ శంకరయ్య, ఆవుల శివ కృష్ణ, భాను, అంబాల రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త :

కార్తీక మాస పౌర్ణమిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీమద్ల రామ లింగేశ్వర స్వామి దేవాలయం తో పాటు వెంకటేశ్వర స్వామి దేవాలయాలలో కార్తీక మాస పౌర్ణమి శుక్రవారం సందర్భంగా మహిళలు ఉదయాన్నే ఆలయాలకు చేరుకొని శివలింగానికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయంలో దీపాలు ముట్టించి అర్చకునికి దీపదానం చేశారు శివనామ స్మరణలతో ఆలయాలు మారుమోగాయి. సుల్తానాబాద్ మండలంలోని గుడిమెట్టపల్లి శివాలయం, సాంబశివ దేవాలయం, వేణుగోపాలస్వామి దేవాలయం, పాత బజార్ పురాతన శివాలయంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

# తిరిగి వచ్చిన కొడుకు.. సంతోషపడిన కుటుంబ సభ్యులు

..30 సంవత్సరాలకు ఇంటికి చేరిన కొడుకు



**చొప్పదండి ప్రభాతవార్త** మూడు దశాబ్దాల క్రితం తప్పిపోవడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు అంతా కూడా మరణించాడు అనుకున్నారు కానీ ఐదు రోజుల క్రితం తన భార్య కుమారుడితో తన స్వగ్రామారికి చేరుకున్నాడు యువకుడు... కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకటాయపల్లి గ్రామానికి చెందిన కచ్చు బక్కయ్య బక్కవ్వ కు ఇద్దరు కూతుర్ల తో పాటు పెద్ద కుమారుడు కచ్చు కొమరయ్య చిన్న కుమారుడు కచ్చు మల్లేశం జన్మించగా 30 సంవత్సరాల క్రితం కచ్చు బక్కయ్య భార్య కచ్చు బక్కవ్వ ఒక ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో జిల్లా కేంద్రమైన కరీంనగర్ తీసుకెళ్లడంతో అక్కడి వైద్యులు పరిశీలించి వరంగల్ ఎంజీఎం కు చికిత్స నిమిత్తం పంపించారు పెద్ద కుమారుడు కచ్చు కొమురయ్య అనారోగ్య సమస్యతో ఇంటి వద్ద ఉండగా గాయపడిన బక్కవ్వ తోపాటు కుమార్తెలు చిన్న కుమారుడు కచ్చు మల్లేశం 12 సంవత్సరాల వయసులో ఉండగా గాయపడిన తల్లి సపర్యల కోసం తోడుగా ఉన్నారు చిన్న కుమారుడు మల్లేశం నీరు తాగి వస్తానని చెప్పి తప్పిపోయాడు ఎంత వెతికినా తమ వారు కనిపించకపోవడంతో ఎవరిని అడిగినా ఆచూకీ తెలుపకపోవడంతో తమ వారిని గుర్తు చేసుకుంటూ కుమిలిపోయాడు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తల్లి బక్కవ్వ మరణించగా కొద్ది సంవత్సరాల క్రితం తండ్రి బక్కయ్య కూడా మరణించాడు చిన్న కుమారుడు మల్లేశం వరంగల్ పట్టణంలోని పలు ప్రదేశాలలో తిరుగుతూ తన వద్ద డబ్బులు ఏమీ లేకపోవడంతో తినడానికి కూడా ఏమీ దొరకకపోవడంతో చివరకు హోటల్ లో పనిచేస్తూ కాలం గడపసాగాడు తరచూ తన కుటుంబ సభ్యులను గుర్తు చేసుకుంటూ స్వగ్రామానికి వెళ్దామంటే తన తండ్రి బక్కయ్య తనను కొడతాడనే భయంతో మల్లేశం అక్కడే ఉండిపోయాడు ఆ పని ఈ పని చేసుకుంటూ వరంగల్ పట్టణానికి చెందిన యువతిని వివాహం చేసుకోగా ఒక కుమారుడు ఒక కుమార్తె జన్మించింది కొద్ది రోజుల క్రితం కుమార్తె మరణించగా కుమారుడితో కలిసి జీవిస్తున్నారు అయితే ఐదు రోజుల క్రితం తమ వారిని గుర్తుచేసుకొని మల్లేశం తన భార్య తన కుమారుడితో కలిసి తన ఇంటికి చేరుకోగా సోదరుడైన కొమురయ్య తన సోదరి కొమరమ్మ ఆశ్చర్యపోయారు చనిపోయాడు అనుకున్న తన చిన్న తమ్ముడు తన కుటుంబముతో కలిసి రావడంతో కన్నీటి పర్వతమయ్యారు అయితే ఇప్పటికైనా తమ తమ్ముడు తమ వద్దకు చేరుకోవడంతో సంతోషంగా ఉందని ఇకనుండి మేమంతా కలిసి ఉంటామని వారు తెలిపారు 30 సంవత్సరాల క్రితం తప్పిపోయిన మల్లేశం ఇంటికి తిరిగి రావడంతో గ్రామస్తులు వారి ఇంటి వద్దకు వెళ్లి వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు

# సింగరేణి మారుపేర్ల బాధితులకు ఉద్యోగాలు కల్పించాలి

- ఈ నెల 20న గోదావరిఖని చౌరస్తాలో సమావేశం
- సమావేశాన్ని విజయవంతం చేయండి



**గోదావరిఖని, ప్రభాతవార్త.** మారుపేర్ల బాధితుల సమస్యను పరిష్కరించి సింగరేణిలో ఉద్యోగాలు కల్పించాలని బాధితులు డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరిఖనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 28న సింగరేణిలో స్ట్రక్చర్ సమావేశం నిర్వహించనున్న సందర్భంగా మారుపేర్ల బాధితుల సమస్యను పరిష్కరించి సింగరేణిలో ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న గోదావరిఖనిలో మారుపేర్ల బాధితుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మారుపేర్ల సమస్యతో బాధ పడుతున్న రామగుండం, శ్రీరాంపూర్, మంచిర్యాలకు చెందిన బాధితులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మారుపేర్ల బాధితుల లిస్ట్‌లో ఇప్పటి వరకు కేవలం 72 మంది పేర్లు మాత్రమే ఉన్నాయని, ఇంకా బాధితులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మారుపేర్ల బాధితులు లక్క శ్రావణ్, పున్నం వెంకటేష్, వెంకట్, సందీప్, సత్యం, తిరుమల శ్రీనివాస్, హరీష్ యాదవ్, శ్రావణ్, మాచర్ల నవీన్, బాలు గౌడ్, రంజిత్, సంతోష్, ఎడ్లవల్లి ఆదినారాయణ, అంబటి రాజశేఖర్, కార్తీక్ తదితరులున్నారు.

# 30లోపు విదేశీ విద్య ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ దరఖాస్తులు సమర్పించాలి

- జిల్లా మైనారిటీస్ సంక్షేమాధికారి జె.రంగారెడ్డి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.** ఈ నెల 30లోపు విదేశీ విద్య ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ దరఖాస్తులు సమర్పించాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమాధి కారి జె.రంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్ ద్వారా విదేశాలలో ఉన్న విజ్ఞత విద్యను అభ్యసించేందుకు ఐఈఎల్‌టిఎస్, జిఆర్ఈ, టోఫెల్ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించడం కొరకు అర్హులైన మైనారిటీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు తమ విద్యా పత్రాల జిరాక్స్ కాపీలు, ఆధార్ జిరాక్స్, 2 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో నవంబర్ 30లోగా తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ నందు దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 040-23236112, ఈ మెయిల్ కార్యాలయ వేళల్లో సంప్రదించాలని తెలిపారు.

# వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలంలోని గ్రామాల్లో వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు ఉదయాన్నే స్నానాలు ఆచరించి మండల కేంద్రంలోని శివాలయం, నర్సింగాపూర్ లోని ఉమా మహేశ్వర దేవాలయంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని శివాలయాల్లో అధిక సంఖ్యలో చేరుకొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.



# కమలాపూర్ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ ని సత్కరించిన మంత్రి పొన్నం

*కమలాపూర్, ప్రభాత వార్త:*



తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కమలాపూర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ గా నియమితులైన తౌటం ఝాన్సీ రాణిని అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధులు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్, సిద్ధిపేట జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కేడం లింగమూర్తి లు పాల్గొన్నారు. ఈ నియామకం ఝాన్సీ రాణి నాయకత్వాన్ని, వ్యవసాయ సమాజానికి సేవా చేయాలనే నిబద్ధతను గుర్తిస్తుందన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

***చిలుకూరు, నవంబర్ 15 ప్రభాతవార్త :***

మండలకేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వేకువ జామున నుండే భక్తులు హర హర మహదేవ శంబో శంఖర,,అంటూ శివాలయాలలో పూజలు నిర్వహించారు. మహిళలు తలస్నానాలు ఆచరించి దేవాలయాలలో దీపాలు వెలింగించి ఉపవాస దీక్షలు చేశారు. బెతవోలు శివాలయంలో చిలుకూరు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాలలో అభిషేకాలు చెశారు. కోరిన కొర్కెలు తీర్చాలని భక్తులు దేవాలయాలలో ప్రదర్శణలు చేసి మొక్కుకున్నారు,

చొప్పదండి వార్త



# గ్రూప్ 4 ఉద్యోగానికి బొడిగె వెంకటేష్ ఎంపిక కి



**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణానికి చెందిన బొడిగె వెంకటేష్ గురువారం ప్రకటించిన గ్రూప్ 4 ఫలితాలలో 176 మార్కులు సాధించి సిద్దిపేట జిల్లాలోని రెసిడెన్షియల్ స్కూల్ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపిక అయ్యాడు. వెంకటేష్ గ్రూప్ 4 తో పాటు గ్రూప్ 1 ప్రిలిమ్స్ క్వాలిఫై అయి మెయిన్స్ కి సెలెక్ట్ అయ్యాడు. సాయంత్రం ట్యూషన్లు చెప్తూ, అప్పుడప్పుడు వ్యవసాయ పనులు చేస్తున్న తల్లిదండ్రులు బొడిగె లచ్చయ్య , మల్లవ్వలకు వ్యవసాయంలో సహాయం చేస్తూ, రోజు 8 నుంచి 10 గంటల పాటు సరైన ప్రణాళికతో చదివి ఉద్యోగం సాధించానని వెంకటేష్ తెలిపాడు. త్వరలో జరగబోయే గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని మంత్రి పొన్నం కు వినతి

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*



సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసి సర్పంచులను ఆదుకోవాలని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బోయినిపల్లి మండల సర్పంచులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్, గౌరవ సలహదారు బొజ్జం మల్లేశం, జిల్లా కార్యదర్శి గున్నాల లక్ష్మణ్, పడిగల రవీందర్, సోషల్ మీడియా ఇంచార్జి పిట్ల సతీష్, ముక్క శంకర్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

*నిడమానూర్ నవంబర్ 16ప్రభాత వార్త*



నిడమానూరు మండలం తుమ్మడం గ్రామం లో ని శివాలయం లో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం నూతనంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దంపతులు రుక్మిణి సత్యం, కాంగ్రెస్ యువ నాయకులు ఎ డ వల్లి వల్లబ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అలాగే మండలం లో ని ప్రజలు ప్రొద్దనే లేచి స్నానాలు ఆచరించారు. నిడమానూరు నాగలిగేశ్వరాలయం, వెంగన్న గూడెం, ముప్పారం శివాలయాలలో భక్తులు అత్యధిక సంఖ్యలో వచ్చారు సాయంత్రం సమయం లో దీపాలతో శివాలయాలు కాంతుల తో మేరి సాయి శివపూజలు మండలం లో ఘనంగా జరిపారు.

# కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణం

**- భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం**

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్**

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలంలో చందుర్తి-రామన్నపేట అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి కల్యాణంలో పాల్గొని మొక్కులు చెల్లించు కున్నారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కల్యాణం వేడుకల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి స్వామివారికి ఉత్సవ విగ్రహాలను అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కల్యాణ వేడుకల్లో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, మాజీ జడ్పిటిసి నాగం కుమార్, మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య, నాయకులు



పోతరాజు నగేష్, బైరగోని రమేష్ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరం

**- చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు**

**- కొండాపూర్‌లో మీ కోసం కార్యక్రమం**

కొనరావుపేట, ప్రభాతవార్త.

శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజల సహకారం అవసరమని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. కొనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో శుక్రవారం చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అవగాహనతోనే సైబర్ మోసాల బారిన పడకుండా ఉండవచ్చని తెలిపారు. మత్తు పదార్థాలకు ప్రతీ ఒక్కరూ దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలపై ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు అందించాలని సూచించారు. యువత సన్మార్గంలో నడవాలని, ఉన్నత భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని అన్నారు. నేరాల నియంత్రణకు సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్



నియమ, నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే 100కు కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఉన్న విద్యార్థులకు,ఉద్యోగులకు శుభవార్త

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో తుంగూర్ గ్రామంలో ఉన్న కార్గో లాజిస్టిక్స్ కేంద్రాన్ని కరీంనగర్ రీజియన్ అసిస్టెంట్ లాజిస్టిక్ ట్రాఫిక్ మేనేజర్ రామారావు,రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.కౌంటర్లలో ఉన్న సిబ్బందికి ఎజెంట్లకు హైదరాబాద్‌లో హోం డెలివరీ సర్వీస్ గురించి అవగాహన కల్పించి లాజిస్టిక్స్ కేంద్రం నుండి హైదరాబాద్‌కు హోం డెలివరీ బుకింగ్ గురించి కస్టమర్లకు వివరించి బుకింగ్ చేయాలని అన్నారు.హైదరాబాద్‌లో చదువుతున్న విద్యార్థులకు,ఉద్యోగులకు హస్టల్ వద్దకు,హోం డెలవరీ సర్వీస్‌ను గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.కార్గో సేవలకు కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ రేచవేని 9705161800 లను సంప్రదించాలని తెలిపారు.

# ఇంటింటికి కార్గో సేవలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా లోని జగిత్యాల-కోరుట్ల-మెట్‌పల్లి,సంబంధిత మండలాల్లో ఉన్న కార్గో లాజిస్టిక్స్ కేంద్రాన్ని కరీంనగర్ రీజియన్ అసిస్టెంట్ లాజిస్టిక్ ట్రాఫిక్ మేనేజర్ రామారావు,రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.కౌంటర్లలో ఉన్న సిబ్బందికి ఎజెంట్లకు హైదరాబాద్‌లో హోం డెలివరీ సర్వీస్ గురించి అవగాహన కల్పించి లాజిస్టిక్స్ కేంద్రం నుండి హైదరాబాద్‌కు హోం డెలివరీ బుకింగ్ గురించి కస్టమర్లకు వివరించి బుకింగ్ చేయాలని అన్నారు.హైదరాబాద్‌లో చదువుతున్న విద్యార్థులకు,ఉద్యోగులకు హస్టల్ వద్దకు,హోం డెలవరీ సర్వీస్‌ను గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.మరిన్ని వివరాలకు జగిత్యాల సురేష్ 7780250439,కోరుట్ల రమేష్ 9154298572,మెట్‌పల్లి ఉపేంధర్ 9154298574,కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లను సంప్రదించాలని తెలిపారు.

# విగ్రహ ప్రతిష్ట కొరకు విరాళం ఇచ్చిన భక్తుడు

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని శుక్రవారం రోజున న్యాయవాది రామడుగు రాజేష్ కొత్తపేటలో శ్రీశివభక్త మార్కండేయ స్వామి వారి దేవాలయం విగ్రహ ప్రతిష్టమహోత్సవం సందర్భంగా 5016 ఐదు వేల పదహార్లు విరాళంగా పద్మశాలి సంఘం సభ్యులకు ఇవ్వడం జరిగింది.

# అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన దావ వసంతసురేష్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని దరూర్ క్యాంప్‌లోని శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ దంపతులు శుక్రవారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దావ వసంత దంపతులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

# ధర్మపురి క్షేత్రాన్ని సందర్శించిన అడిషనల్ ఎస్పీ

ధర్మపురి,ప్రభాతవార్త :



కార్తీక పౌర్ణమి సందర్భంగా ధర్మపురి క్షేత్రాన్ని జిల్లా అడిషనల్ ఎస్పీ భీంరావు శుక్రవారం సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.స్థానిక గోదావరి తీరాన్ని సందర్శించి భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన వెంట డిఎస్పీ రఘుచందర్,స్థానిక సిఐ రాం నర్సింహారెడ్డి,సర్కిల్ పరిధిలోని ఎస్సైలు మహేష్,సతీష్,శ్రీధర్‌రెడ్డిలు ఉన్నారు.

# వేములవాడ వార్త



# మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

వేములవాడ, ప్రభాతవార్త.



మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బల్లార్‌పూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి సుధీర్ మునిగంటి వార్‌కు మద్ధతుగా మహారాష్ట్రలోని తెలుగువారి బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

# క్రిమిసంహారక మందులు విక్రయించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి

**- సిఐ వెంకటేశ్వర్లు**

చందుర్తి, ప్రభాతవార్త.



గ్రామాల్లో క్రిమిసంహారక పురుగుల మందులు విక్రయించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యవసాయ భూములు లేని వారికి పురుగుల మందులు ఇవ్వవద్దని చందుర్తి సిఐ గాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం చందుర్తి పోలీస స్టేషన్‌లో ఫర్టిలైజర్ యాజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలో ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్యలు పెరుగుతున్న దృష్ట్యా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఫర్టిలైజర్ యాజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పురుగుల మందులను కేవలం రైతులకు మాత్రమే విక్రయించాలని అన్నారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల ఫర్టిలైజర్ యాజమానులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.



కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని చందుర్తి మండలం మల్యాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామివారి కృపా కటాక్షలు నియోజక వర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు నాగం కుమార్, పొద్దుపొడుపు లింగారెడ్డి, నాయకులు దొంగరి భూమయ్య, మల్లారపు రాజయ్య, సంతపురి బాలు, ప్రసాద్ తదితరులున్నారు.

# మంథని అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు మానుకోండి

**- నాణ్యతతో పనులను పూర్తి చేస్తున్నాం**
**- మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి**

మంథని – ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను కొంతమంది అడ్డుకునే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని మున్సిపల్ పరిధిలో జరుగుతున న్న పనులు అన్ని నాణ్యతతో కూడిన పనులు జరుగుతున్నాయని ప్రజలను తప్పు ద్రోవ పట్టించే విధంగా కొంతమంది ప్రకటనలు చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత పది సంవత్సరాలు జరగని విధంగా కా ంగ్రెస్ ప్రభుత ్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రి శ్రీధర్‌బాబు సహాకారంతో మున్సిపాలిటి పరిధిలోని అన్ని వార్డులు అభివృద్ధి జరుగుతున్నాయని ఆమె అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు సహాకారంలో మున్సిపల్ పరిధిలోని 13 వార్డుల్లో వార్డుకు కోటి రూపాయల చొప్పున అభివృద్ధి పనులు మంజూరు చేయటం జరిగిందని దీనిలోకొన్ని వార్డులో పనులు ప్రారంభం అయ్యాయని ఆమె అన్నారు. కాని మున్సిపల్ పరిధిలో కొంత మంది అభివృద్ధిని అడ్డుకునే కుట్ర చేస్తున్నారని ఇది సరైన విధానం కాదని అన్నారు. నాణ్యత లేకుండా ఎక్కడ పనులు జరుగుతున్నాయో తమ దృష్టికి తీసుకవస్తే వెంటనే అధికారులతో వెళ్లి అక్కడ పర్యవేక్షణ చేసి నాణ్యతతో కూడిన పనులు చేయిస్తామని అన్నారు. మంథని పట్టణంలో ప్రధాన రోడ్డు మినహా అన్ని చోట్ల 20ఫీట్ల రోడ్డు ఉన్నాయని పోస్టాఫీసునుండి అంబేడ్కర్ చౌరస్తావరకు 60పీట్ల రోడ్డును 24పీట్లకు కుదిస్తున్నారని కొంత మంది తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అది వాస్తవం కాదని ఆమె అన్నారు. ఆరోపణలు చేసిన వారు నాణ్యత లోపం పనులను చూపెట్టాలని తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. మున్సిపల్ పరిధిలో గతంలో పనులు ప్రారంభం కాకముందే కమీషన్లు తీసుకుని పనులు నాణ్యత లేకుండా చేసిన పట్టించుకోలేదన్నారు. ప్రతిపక్ష పార్టీల వారు కొంత మందిచేత తప్పుడు ప్రకటనలు చేయిస్తున్నారని అన్నారు. మంథని ప్రజలు ఎవరి హాయంలో పనులు జరుగు తున్నాయో గమనిస్తున్నారని అన్నారు. ఆరోప ణలుచేసే ముందు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆరోపణలు చేయాలని ఆమె అన్నారు. గతపాలకుల నిర్లక్ష్యంతో డంపింగ్ యార్డుతో మాతాశిశు ఆరోగ్య కే ంద్రంలో పెషెంట్లు



ఇబ్బందులు పడిన విషయం ఆమె గుర్తు చేశారు. అలాంటి సమస్యను మంత్రి శ్రీధర్‌బాబు సహాకారంతో పరిష్కరించామన్నారు. మంథని మున్సిపల్ పరిధిలోని రూ. 15.95 కోట్లతో సిసి రోడ్డు, సైడ్‌డ్రైనేజీ పనులు జరుగుతన్నాయని అదేవిధంగా పోచమ్మవాడలో రూ. 12కోట్లతో 8లక్షల లీటర్ల వాటర్‌ట్యాంకు నిర్మాణం చేస్తున్నామని ఆమె అన్నారు. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పనులు పూరి ్తగా టెండర్లు పారదర్శకంగా ఆన్‌లైన్‌లో జరిగాయని ఆమె తెలిపారు. మున్సిపల్ అభివృద్ధికి పట్టణ ప్రజలు సహాకారం అందిస్తుంటే కొంతమంది అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఈ పద్దతిని మానుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ సీపతి బానయ ్య, కౌన్సిలర్లు చొప్పకట్ల హన ుమంతరావు, నక్క నాగేంద్ర శంకర్, కొటే ్ట పద్మ రమేశ్, కుర్రలింగయ్య, వేముల లక్ష్మి సమ్మయ్యగౌడ్, వికె రవి తదితరులు పాల్గొన్నారు.




## వైన్ షాపుల్లో మైనర్ బాలురకు మద్యం విక్రయాలు

**- ఆర్‌ఆర్‌వైన్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకొండి**
**- బిజెపి అధికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్**

మంథని – ప్రభాతవార్త



మంథని పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఉన్న ఆర్‌ఆర్ వైన్ ్స షాపులో మైనర్‌బాలురకు విచ్చల విడిగా మద్యం విక్రయాలు చేస్తున్నను ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవటం లేదని దీనిపైన వెంటనే సదరు దుకాణం యాజమాన్యపైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఎక్సైజ్ సిఐకి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్ పిర్యాదు చేశారు. ప్రభుత్వ నిభందనల మేరకు 18 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే మద్యం విక్రయాలు చేయాలనే నిబంధన ఉన్నను ఇక్కడ పట్టించుకోవటం లేదన్నారు. డబ్బు సంపాదనే పరమావధిగా వారి జీవితాలను నాశనం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అదేవిదంగా సమయపాలన నిభందనలను ఉల్లంఘిస్తున్నారని ప్రధాన రోడ్డుపైన ఉండటంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాలతో పోలీసుశాఖ మత్తురహిత మంథని చేయటానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యంతో మద్యం ఇష్టారీతిలో విక్రయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మైనర్లకు మద్యం విక్రయాలు చేస్తున్న ఆర్‌ఆర్ వైన్స్ యాజమాన్యంపైన తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన వినతిపత్రం అందించారు.

# మంథనిలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**- భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు**

మంథని, ప్రభాతవార్త



కార్తీక మాసంలో ప్రతిరోజు పర్వదినమే. ఈ మాసంలో నెలరోజుల పాటు చేసే పూజలు అన్నింటికంటే కార్తీక పౌర్ణమి నాడు చేసే పూజకు అధిక ఫలం ఉంటుంది. ఈ సందర్భంగా మంథని పట్టణంలోని శ్రీ గౌతమేశ్వర, శ్రీ ఓంకారేశ్వర, శ్రీ బిగ్యేశ్వర, శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర, శ్రీ సురా భాండేశ్వర, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవా లయాల్లో భక్తులు ఘనంగా పూజలు నిర్వహిం చారు. పవిత్ర గోదావరి నదిలో భక్తులు పుణ్య స్థానాలు ఆచరించారు. అగ్నితత్వ మాసమైన కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి తిథి రోజున చంద్రుని విశేషంగా ఆరాధించాలి. చంద్రుని ఆరాధించడం వల్ల అన్ని రకాల సౌఖ్యాలు సిద్ధిస్తాయని అలాగే మానసిక ప్రశాంతత కలుగుతుందని శాస్త్రాల్లో చెప్పబడింది. ఈ రోజున శివపార్వతులను, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామిని దర్శించుకొని పూజిస్తే భవిష్యత్తులో అంతా మంచి జరుగుతుంది. కార్తీక పౌర్ణమి రోజున శివుడు త్రిపురసురుణ్ణి వధించిన రోజు. అందుకే ఈ రోజున త్రిపుర పూర్ణమి అని కూడా పిలుస్తారు. అందుకే ఈ రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలి. అలాగే దీపదానం చేస్తే అంతా మంచి జరుగుతుంది. అందుకే శ్రీ అరుణాచల క్షేత్రంలో అఖండ దీపారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ రోజున శ్రీకృష్ణ నామస్మరణ చేయడం వల్ల విశేష ఫలితం ఉంటుంది.

## వైభవంగా జరిగిన సామూహిక సత్యనారాయణ వ్రతాలు

రామగిరి ప్రభాతవార్త :



కార్తీక పౌర్ణమి సందర్భంగా రామగిరి మండలం సేంటినరీకాలనీ లోని శ్రీ కోదండ రామాలయం,శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం ఆలయ ప్రాంగణంలోని ఉసిరి వనంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు అత్యంత వైభవంగా జరిగాయి. ప్రధాన అర్చకులు వేణు మనోహర చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్తీక పౌర్ణమి రోజున దేవాలయ ప్రాంగణంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వ హించడం ద్వారా విశేష శుభ ఫలితాలనిస్తుందని, స్వామి వారి కృపాకటాక్ష వీక్షణాదులతో భోగ భాగ్యాలు సుఖఃసంతోషాలు చేకూరుతాయని, సకల అభీ ష్టములు నెరవేరుతాయని, సకల పాపాల నుండి విముక్తి పొందుతారని అర్చకులు తెలిపారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ వనం రామచంద్రరావు, వర్కింగ్ చైర్మన్ గంట వెంకటరమణారెడ్డి,కార్యదర్శి ముప్పిడి రవీందర్ ,ఉపాధ్యక్షులు కాటం సత్యం,కోరు కొప్పుల నీరజతులసిరాం, తిప్పర్తి రవీందర్ రెడ్డి ,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు చేరువలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథనిరూరల్, ప్రభాతవార్త



రైతుల శ్రేయస్సు దృష్ట్యా గ్రామగ్రామానికో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్ కేంద్రాన్ని మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ సురేష్ రెడ్డి, పుట్టపాక, బిట్టుపల్లి కేంద్రాలను డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, నగరంపల్లి కేంద్రాన్ని డైరెక్టర్ ఉడుత మాధవిపర్వతాల్ యాదవ్, సూరయ్యపల్లి, కాకర్లపల్లి, మహాబూబ్ పల్లి, గద్దలపల్లి, గోపాల్ పూర్ కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, గతంలో గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు లేక రైతులు నానా అవస్థలు పడేవారని, సుదూర ప్రాంతంలో గల కొనుగోలు కేంద్రాలకు వెళ్లి ధాన్యం అమ్ముకోవాలంటే రైతులకు రవాణా చార్జీలు తడిసి మోపెడు కావడంతో పాటు తమ విలువైన సమయం కొనుగోలు కేంద్రాల్లోనే గడిచేదని భావించిన ఆనాటి పౌర సరఫరాల శాఖ మంత్రి , ప్రస్తుత ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువతో ఆనాడే రైతులకు చేరువలో ప్రతి గ్రామంలో వరి ధాన్యం కేంద్రాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. రైతులకు గింజ కటింగ్ లేకుండా మంత్రి శ్రీధర్ బాబు జిల్లా అధికారులకు ఆదేశాలివ్వడంతో పాటు రైస్ మిల్లర్లను నియంత్రిస్తున్నారని అన్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కౌన్సిలర్ నక్క నాగేంద్ర, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, కుడుదుల వెంకన్న, ఆరెల్లి కిరణ్, రేపాక శ్రీనివాస్, చెరుకుతోట రమేష్, జంజర్ల గట్టయ్య, లక్ష్మణ్, మేదరవేన ఓదెలు, రేపాక శంకర్, కుమారస్వామి, అయిలి శ్రీనివాస్, చాట్లపల్లి సంతోష్, సవాయి గణేష్, కన్నూరి సుదర్శన్, రేపాక శ్రీకాంత్, ఎడ్ల శ్రావణ్, నల్లి రాజయ్య, మధు, పూదరి సర్వేష్, పోగుల మహేందర్, గువ్వల రాజమల్లు, కొప్పుల రాజయ్య, చంద్రు రాజమల్లు, దాసరి రాములు, మేడ రాజయ్య, పోరెడ్డి తిరుపతి రెడ్డి, దయ్యాల కొమురయ్య, తిరుపతి, నందం, సంఘ సెక్రటరి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర్ దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మార్కెట్లో గల శ్రీ శ్రీనివాసాంజనేయ భవాని శంకర్ దేవాలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మహిళలు దీపా దానములు ఇచ్చినారు సాయంత్రం కార్తీక దీపాలంకరణ నిర్వహించి స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ట్రస్ట్ మెంబర్లు భక్తులు పాల్గొన్నారు.

## కష్టమైన ఇష్టంతో చదివి ఉద్యోగం సాధించిన జానపాటి మనీషా

మాదుగులపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:

మండలంలోని, చెరువుపల్లి గ్రామానికి చెందిన జానపాటి లింగయ్య, పార్వతీల కుమార్తె జానపాటి మనీషా తల్లి, తండ్రి చనిపోయిన పట్టుదలతో ఎమ్మెస్సీలో స్టాటస్టిక్స్, ఎల్‌ఎల్‌బి చదువుతూ, గురువారం వెలువడిన గ్రూప్ 4 పరీక్ష ఫలితాలలో( సీడీఎంఎ) మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించినట్లు తెలిపారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో మెడికల్ ఆఫీసర్ల గైర్హాజర్

**-పర్యవేక్షణ లేదు, తనిఖీలు లేవు, సూపర్‌వైజ్ చేసే అధికారి లేదు**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని పదిహేడు గ్రామాలకు మొత్తంగా ఎనమిది మంది ఎంబీబీఎస్ అర్హులైన మెడికల్ డాక్టర్లను ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం మండలంలో ముదిమాణిక్యం, నవాబుపేట, సుందరగిరి, బొమ్మనపల్లి, రేకొండ, చిన్న ముల్కనూర్, ఇందుర్తితో బాటు మండల కేంద్రంలో ప్రత్యేక మెడికల్ ఆఫీసర్లు అందుబాటులో ఉండాల్సింది. వీరు ఒక్కో హెల్త్ సబ్ సెంటర్ (ప్రస్తుతం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు)లో ఉదయం 9నుండి సాయంత్రం 4గంటల వరకు అందుబాటులో ఉండి కెటాయించబడిన రెండు లేదా మూడు గ్రామాల ప్రజలకు నిరంతరం వైద్య ఆరోగ్య సేవల్ని అందించాలి. గ్రామాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగృత పరచడంలో కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది. కానీ ఇందుకు విరుద్ధంగా చాలా వరకు గ్రామాల్లో వారంలో నాలుగు రోజుల పాటు మెడికల్ ఆఫీసర్లు గైర్హాజర్ అవుతున్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయని, అంతా వాళ్ళ ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రజలకు వైద్య సేవల మాట దేవుడెరుగు కనీసం ఉద్యోగ విధి నిర్వహణలో వారు కనిపించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. బుధవారం రోజున ప్రభాతవార్త పలు హెల్త్ సబ్ సెంటర్లను సందర్శించినప్పుడు మెడికల్ ఆఫీసర్ల గైర్హాజర్‌పై సంబంధిత సెంటర్ సిబ్బందిని వివరణ కోరగా వారి గురించి తమ కేమి తెలియదని అంటున్నారు. వేలాది రూపాయల వేతనం తీసుకుంటూ పనిచేయాల్సిన మెడికల్ ఆఫీసర్లు సకాలంలో విధులకు హాజరు కాకపోవడంపై తనిఖీ చేసే, పర్యవేక్షించే అధికారులు లేకపోవడం వలనే వాళ్ళు ఇష్టారాజ్యంగా విధులకు ఎగనామం పెడుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు ప్రభాతవార్త ద్వారా ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో ఉదయం 9గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మెడికల్ ఆఫీసర్‌తో బాటు ఏఎన్ఎం, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండాలనే నిబంధన పాటిస్తే ఆరోగ్య కేంద్రాలు సామాన్యులకు వంద శాతం వైద్య సేవల్ని అందించడం కోసం పనిచేస్తాయి అనేది నిజం.

## గోవింద నామస్మరణల మధ్య స్వామి వారి కళ్యాణం

పాలకుర్తి ప్రభాత వార్త



భక్తుల గోవింద నామస్మరణ మధ్య దేవుని పల్లె లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్స వం శుక్రవారం జరిగింది. కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కార్తీక పౌర్ణమి శుభదినాన దేవుని పల్లె లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ వేడుకలు జరిగే. వేద పండితులు స్వామివారి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొనేందుకు ఉమ్మడి జిల్లా నుండి పలువురు భక్తులు హాజరయ్యారు. మీరంతా స్వామివారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి కల్యాణ వేడుకల్లో బసంత్ నగర్ ఎస్సై ఆర్ స్వామి దంపతులు పాల్గొన్నారు. స్వామివారి కల్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దపెల్లి ఏసిపి గజ్జికృష్ణ ఆధ్వర్యంలో సిఐ ప్రవీణ్ కుమార్ బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈనెల 20న స్వామివారి రథోత్సవం జరగనున్నది. శుక్రవారం జరిగిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో ఆలయ కమిటీ సభ్యులు సదయ్య, సంతోష్ తో పాటు తలారి సాగర్ ఈవో శంకర్ తదితర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆటలలో నర్మాల
# గురుకుల విద్యార్థుల ప్రభంజనం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మూడు జిల్లాల పరిధిలో నిర్వహించిన ఆటల పోటీలలో గంభీరావుపేట మండలం న ర్మాల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ పదవ జోనల్ క్రీడా పోటీలు ఈనెల 11 నుండి 14 వరకు మెదక్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో నిర్వహించారు. నిర్వహించిన ఆటల పోటీలలో కోకో, కబడ్డీ, టెన్నిస్కోట్, హై జంప్, షార్ట్ ఫుట్, రన్నింగ్ పోటీలలో విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఓవరాల్ అన్ని పోటీల ఛాంపియన్ షిప్ లో విద్యార్థులు మొదటి విజేతలుగా నిలిచారు. వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులను గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సృజన ఫిజికల్ డైరెక్టర్, పీఈటీలు భారతి, స్వర్ణలత తోపాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు. మునుముందు నిర్వహించే పోటీలలో విద్యార్థులు మరింత రాణించాలని ఆకాంక్షించారు.

## జిల్లా కేంద్రం బైపాస్‌రోడ్డు సమీపంలోని శ్రీఅష్టలక్ష్మి

### దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

కార్తీక పౌర్ణమి సందర్భంగా బైపాస్ రోడ్డులోని అష్టలక్ష్మి దేవాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి.భక్తులు ఉదయం నుండి తండోపతండాలుగా ఆలయానికి తరలిరావడం కనిపించింది.సామూహిక శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం,భజనలు,అనంతరం సామూహిక కుంకుమ పూజలు జరిగాయి.కార్తీక పౌర్ణమి సందర్భంగా సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ గరిపెల్లి శశికుమార్,డాక్టర్ వందన,శమంత,తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్సై జి అశోక్ రెడ్డి**

ఓదెల ప్రభాత వార్త



ఓదెల మండల కేంద్రంలోని పలు కిరాణా షాపులలో మరియు పాన్ షాపులలో ఎస్సై జి అశోక్ రెడ్డి అకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,, గంజాయికి అలవాటు పడిన విద్యార్థులు క్రిమినల్స్ గా తయారయ్యే అవకాశం ఉంటుందని, పిల్లల వ్యవహారాలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు యాంటీ నార్కోటిక్ బ్యూరో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి వినియోగించే వారి సమాచారం అందిస్తే, వారికి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి, వారిని మార్చడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. గంజాయిని విక్రయిస్తూ సొసైటీకి ఎఫెక్ట్ చేసే వారిపై నాన్ బేయిలేబుల్ కేసులు నమోదు చేసి, పనిష్మెంట్ ఇప్పిస్తామని హెచ్చరించారు. ఎస్సై తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కౌండిన్య మహర్షి జయంతి వేడుకలు

ఓదెల ప్రభాతవార్త



ఓదెల మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ఆవరణలో గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి ఆధ్వర్యంలో శ్రీశ్రీ కౌండిన్య మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గౌడ కుల బాంధవులు అందరూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచినారు ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు రవి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి రోజున జన్మించిన గౌడ కుల గోత్రం గౌడ కుల వంశ మూలపురుషుడు శ్రీ శ్రీ కౌండిన్య మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని వారన్నారు ఈ కార్యక్రమంలో గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నాగపురి రవి ఉపాధ్యక్షులు ముంజాల మహేందర్ చింతల పరశురాం గట్టు అనిల్ నాగపురి పెద్ద రవి శ్రీపతి మహేష్ కోటగిరి కొమురయ్య ఐలి శ్రీనివాస్ భూసారపు అనిల్ మార్క చందు అమ్మడగోని కుమార్ పోతిగంటి వెంకటేష్ తదితర గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు

## గ్రూప్ 4లో ఉద్యోగం సాధించిన మండల వాసులు

ఓదెల ప్రభాతవార్త :





ఓదెల మండలం లోని గూడెం, గుంపుల గ్రామాలకు చెందిన వీరముష్టి రమేష్, ఊరకొండ అనూష లు గ్రూప్ 4 ఉద్యోగానికి ఎంపికయ్యారు. గూడెం గ్రామానికి చెందిన రమేష్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో 2 సార్లు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ప్రస్తుతం గ్రూప్ 4లో ఉద్యోగం సాధించి తన ప్రతిభను కనబరిచిన రమేష్ ను కుటుంబ సభ్యులు మాజీ సర్పంచ్ ఎల్ల స్వామి గ్రామస్తులు స్నేహితులు అభినందనలు తెలిపారు ఇతను మొదటగా పంచాయతీ కార్యదర్శిగా కాల్వ శ్రీరాంపూర్ మండలం రాతుపెల్లి లో చేశారు అదేవిధంగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు గుంపుల గ్రామానికి చెందిన ఊరకొండ సదయ్య సునీత దంపతుల కూతురు అనూష గ్రూప్ 4 తన ప్రతిభను కనబరిచి ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు స్నేహితులు అభినందనలు తెలిపారు

## తల్లిదండ్రుల కలలను నిజం చేసిన ప్రతిభ

ప్రభాతవార్త ఎలిగేడు:



పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించింది ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన కల్వల లక్ష్మయ్య రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి కూతురు కలువల ప్రతిభ తెలంగాణ ప్రభుత్వంగిబిశిలీది నిర్వహించిన గ్రూప్ ఫోర్త్ ఫలితాల్లో కష్టపడి చదివి జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం పొంది తమ తల్లిదండ్రుల కలలను నిజం చేసింది కలువల ప్రతిభ ప్రణాళిక ప్రకారం చదివి గ్రూప్ ఫోర్త్ లో ఉద్యోగం పొందడం సంతోషంగా ఉందన్నారు తమ తల్లిదండ్రుల ప్రోత్సాహం క్రమశిక్షణతో చదవడం వల్ల ఉద్యోగం సాధించానన్నారు ప్రభుత్వ ఉద్యోగం సాధించిన కల్వల ప్రతిభను శ్రేయోభిలాషులు అభినందించారు

## ఘనంగా శ్రీపొలస్తేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాసలో గల శ్రీ పొలస్తేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలు పురస్కరించుకొని భక్తులు ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నలమాస గంగాధర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రూప్ త్రీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**అభ్యర్థులు ఒకరోజు ముందు ఎగ్జామ్ సెంటర్ చూసుకోవాలి**

**ప్రతి అభ్యర్థి పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలను పాటించాలి**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

గ్రూప్ 3 పరీక్ష ఏర్పాట్లు పూర్తి చేశామని అభ్యర్థులు ఒకరోజు ముందుగానే పరీక్ష సెంటర్లను చూసుకోవాలని కమిషన్ నిబంధన మేరకు పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లాలో తేదీ 17 18 రోజులలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించబోయే గ్రూప్ త్రీ పరీక్షకు 34 ఎగ్జామ్స్ సెంటర్లలో 10656 మంది పరీక్షకు హాజరు కాబోతున్నారు ఇందులో 33 మంది అంగవైకల్యం కలిగిన వారు ఉన్నారు ఇట్టి పరీక్షకు సంబంధించి ఏర్పాట్లను జగిత్యాల జిల్లా కలెక్టర్ గ వివిధ డిపార్ట్మెంట్లో పూర్తి చేయాలని కోరినారు 34 సెంటర్లలో జగిత్యాల నందు 22 సెంటర్లు కోరుట్లలో 8 సెంటర్లు జగిత్యాల రూరల్ మండల్ జాబితాపూర్ నందు ఒక సెంటర్ కొండగట్టు జేఎన్టీయూ నందు రెండు సెంటర్లు రామన్నపేట మల్యాల నందు ఒక సెంటర్ కలదు దీనికిగాను ఆరు రూట్లలో ఏర్పాటు చేయడం జరిగింది 11 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్లను 13 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లను 82 మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లను అపాయింట్ చేయడం జరిగింది 34 సెంటర్లలో 34 మంది చీఫ్ సూపరింటెంట్ లో 34 మంది అబ్జర్వర్లు 34 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను అపాయింట్ చేయడం జరిగినది దీనికి సంబంధించి అపాయింట్ చేసిన వారందరికీ శిక్షణను పూర్తి చేయడం జరిగినది అపాయింట్ చేసిన వారందరికీ ఐడీ కార్డు లేకుండా పరీక్ష కేంద్రాలలో అనుమతి లేదని వారికి ఐడెంటి కార్డులను కూడా జారీ చేయడం జరిగినది మరియు ప్రతి సెంటర్లో వైద్యాధికారి గారిని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేయుటకు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నిరంతర విద్యుత్తు సరఫరా చేయుటకు ఆదేశాలు జారీ చేయడం జరిగినది దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లనుపర్యవేక్షణ చేయడం జరిగినది జగిత్యాల



జిల్లా కలెక్టర్ పరీక్షకు హాజరు కాబోతున్న అభ్యర్థులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన నియమములను పాటించవలసినదిగా మరియు ఎగ్జామినేషన్ సెంటర్ కి ఒకరోజు ముందుగా వెళ్లి సెంటర్లు చూసుకోవలసినదిగా మరియు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు నిర్ణయించిన సమయము ఉదయం పరీక్ష రాసేవారు 8:30 గంటలకు నుండి 9:30 గంటల వరకు లోపలికి అనుమతించబడును మధ్యాహ్నం పరీక్ష రాసేవారు 1. 30 నుండి 2.30 నిమిషాల వరకు మాత్రమే లోపలికి అనుమతించబడతారు మరియు అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ గాని అనుమతించబడవు అభ్యర్థులు పరీక్ష కేంద్రంలోకి వెళ్లిన వెంటనే బయోమెట్రిక్ కంపల్సరీ నమోదు చేసుకోవాల్సినదిగా కోరినారు మరియు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన నియమములను పాటించవలసిందిగా కోరినారు

## సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

*కరీంనగర్, ప్రభాత వార్త:*

తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి రథోత్సవంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన సత్యనారాయణస్వామి వ్రతంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో వెలిగించిన దీపకాంతులు ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. కార్తీక పౌర్ణమి వేళ ఈ వ్రతం నిర్వహించడం శుభప్రదమని పేర్కొన్నారు. పురాణాల్లో సైతం కార్తీక పౌర్ణమి రోజు చేయవలసిన పూజలు, వ్రత విధానాల గురించి పండితులు పేర్కొనడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. సనాతన ధర్మంలో హిందువులకు అత్యంత ముఖ్యమైన పండుగలో కార్తీక పౌర్ణమి కూడా ఒకటని, పరమశివుడితోపాటు శ్రీమహావిష్ణువుకు కూడా అత్యంత ఇష్టమైన పర్వ దినమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, రేణిగుంట గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్కపల్లి రాజు, కవ్వంపల్లి యువసేన జిల్లా అధ్యక్షుడు నోముల అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్కపల్లి శ్రీధర్, తమ్మనవేని రాములు యాదవ్, సురేందర్ రెడ్డి, బోయినపల్లి కృష్ణ బాబు, ఎండి హసన్, రవి, వచ్చునూరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



## ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

జగిత్యాల మండలం రూరల్ గ్రామం మోతె ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత శుక్రవారం రోజున ఆకస్మిక



తనిఖీ చేయడం జరిగింది. కేంద్రంలో ధాన్యం వివరాలు, తేమ వచ్చిన ధాన్యం తూకం అయినవి లారీల లభ్యత మిల్లు అలాట్మెంట్ నాణ్యత ప్రమాణాలు పుస్తకాల నిర్వహణ టాబ్ డేటా ఎంట్రీ రైతులకు చెల్లింపులు తదితర అంశాలను పరిశీలించడం జరిగింది. వెంట ఎపియం వి. గంగాదర్, సిసి విద్యాసాగర్, వివోఏ మమత కమిటీ సభ్యులు, రైతులు, పాల్గొన్నారు.

## గ్రూప్3 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ప్రశ్నాపత్రాలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచిన అధికారులు**

*కరీంనగర్, ప్రభాత వార్త:*


ఈనెల 17, 18 తేదీల్లో జరిగే గ్రూప్3 పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు) తెలిపారు.. జిల్లాలోని 56 కేంద్రాల్లో 26,415 మంది పరీక్ష రాయనున్నట్లు వెల్లడించారు.. శుక్రవారం కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రశ్నాపత్రాలను ఉన్నతాధికారుల సమక్షంలో భద్రపరిచారు. అనంతరం పకడ్బందీగా సీలు వేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలన్నారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, బ్యాగులను లోనికి అనుమతించమని తెలిపారు. బయోమెట్రిక్ విధానం కారణంగా మెహందీ , టాటూలు పెట్టుకోవద్దని సూచించారు.



## కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు

*ఎండపల్లి,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ ,ఎండపల్లి మండలంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం రోజున వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల శ్రీకోటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్కుమార్. మండల నాయకులతో కలిసి బోటింగ్లో పాల్గొన్నారు. దేవుని ఆశీస్సులతో విజయవంతంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కులగణన దేశానికి రోల్ మోడల్

**కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్ రావు**

*కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:*

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కులగణన కార్యక్రమాన్ని చేపట్టిందని, దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు అన్నారు.. శుక్రవారం కరీంనగర్ లోని 22వ డివిజన్ పరిధి వావిలాల పల్లిలో చేపట్టిన కుల గణన ఇంటింటా సమగ్ర సర్వేను వెలిచాల రాజేందర్ రావు స్థానిక కార్పొరేటర్ గంట కళ్యాణిశ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేకు సంబంధించిన వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజేందర్ రావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మరింత పకడ్బందీగా సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా సమగ్ర సర్వేను చేపట్టిందన్నారు. సర్వేతో అనేక ప్రయోజనాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా కుల గణన చేపట్టకుండా కాలయాపన చేస్తుండడంతో, రాష్ట్ర ప్రభుత్వమే ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు..దేశంలోనే ఈ సర్వే ఆదర్శంగా నిలుస్తుందని, కేంద్ర ప్రభుత్వమే త్వరలో కులగణన దేశవ్యాప్తంగా చేపట్టాల్సిన పరిస్థితి వస్తుందని చెప్పారు. ప్రజలంతా ఎలాంటి ఆందోళన చెందకుండా అన్ని వివరాలను సర్వే సిబ్బందికే అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గంట కళ్యాణిశ్రీనివాస్, కాంగ్రెస్ నేత తుమ్మనపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

